

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
12 పేజీలు గురువారం 23 నవంబర్ 2023 www.navatelangana.com

హోరాహోరీగా ప్రచారాలు



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం కాంగ్రెస్,బీఆర్ఎస్, బీఎస్పీల ఎన్నికల ప్రచార హోరు సాగింది. కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో బహిరంగ నిర్వహించారు.సభనుద్దేశించి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే మాట్లాడారు.ఢిల్లీలో కూర్చున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హైదరాబాద్ ఫామ్ హౌస్‌లో కూర్చున్న సీఎం కేసీఆర్ ఇద్దరు ఒక్కటేనన్నారు.వారిద్దరికీ పేదల కష్టాలు పట్టవు. నిరుపేదల జీవిలు ఎంత కష్టాలలో ఉన్నాయో వారికి తెలియవు. నిత్యావసర ధరలు పెరిగి పేదల జీవితాలు చిన్నాభిన్నామైనవన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో బీఎస్పీ అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ బహిరంగ సభ నిర్వహించారు. బహిరంగ సభనుద్దేశించి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది బీఎస్పీ సర్కారేనని,ఆర్ఎస్పీ కాబోయే సీఎం అన్నారు.

ఇకపోతే బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ల విజయాన్ని కాంకిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో, సూర్యాపేట జిల్లా కోదాడలో నిర్వహించిన రోడ్‌షోలకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కోదాడలో బొల్లం మల్లయ్య యాదవ్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్,బీజేపీలు మల్లయ్యను ఓడించాలని కుట్రలుపన్నుతున్నాయన్నారు. మునుగోడులో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.పచ్చి రాజకీయ అవకాశవాది రాజగోపాల్‌రెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు.

వార్త మెయిన్ పేజీలో...



బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించండి

- సీపీఐ(ఎం) మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-చండూరు

మతోన్మాద బీజేపీ, నియంతృత్వ పాలన చేస్తున్న బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం గట్టుప్పల్ చండూరు మండలాలలోని పలు గ్రామాలలో సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఆయన మాట్లాడుతూ ప్రలోభాలు పెట్టి ప్రజలను మోసం చేసే అభ్యర్థులు కావాలా ? పేద ప్రజల కోసం ప్రశ్నించే ఎర్రజెండా నాయకులు కావాలనో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే నాయకులను గెలిపిస్తే ప్రజా సమస్యలతో పాటు పేద ప్రజలకు అందాల్సిన పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రశ్నించే గొంతుగా పనిచేసేందుకు తమను గెలిపించాలని కోరారు. అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చెందాల్సిన పకృతి సంపదను పెట్టుబడుదారులకు చౌకధరల్లో పెట్టుబడుదారులకు కట్టబెట్టడంతో పెట్టుబడుదారులు ధరలు అధికంగా పెంచి ప్రజల నడ్డి విరిగే విధంగా ప్రభుత్వాలు 300కు ఉన్న గ్యాస్ సిలిండర్ రూ.1200కు పెంచడంతో పేద ప్రజలు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగుల

5లో...

సక్రమంగా పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

- సీనియర్ డీఈసీ నితిష్‌వ్యాస్



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ డీఈసీ నితిష్‌వ్యాస్ అన్నారు.బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డీఈసీ నితిష్‌వ్యాస్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఓటరు గుర్తింపుకార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలన్నారు.ు. జిల్లాలో ఉన్న చివరి ఓటరు వరకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయాలని ఆదేశించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలన్నారు.ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతిరోజూ మీడియా ద్వారా తెలియజేయాలన్నారు.పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పోస్టల్‌బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు.సీవిజిల్ యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్‌కేంద్రాల్లో 100 శాతం,

5లో...

c m y k

నవతెలంగాణ

నల్లగొండ

గురువారం నవంబర్ 23, 2023 | www.navatelangana.com



'మద్ది లింగయ్య మృతి తీరని లోటు'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సీపీఐ(ఎం) చిట్యాల మండల నాయకులు, రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) నాయకులు మద్ది లింగయ్య మరణం కార్మికులకు, కూలీలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాలలో బుధవారం స్థానిక సీపీఐ(ఎం) మండల కార్యాలయం వద్ద జరిగిన మద్ది లింగయ్య వర్ధంతి సభలో వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను,మండల పార్టీ నాయకులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, అక్కెనపల్లి నాగయ్య, మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి లు ఏళ్ల మారయ్య,కడగంచి నర్సింహా, వివిధ ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి నర్సింహా, చంద్రమౌళి, మద్ది మదు,బద్దుల మమత, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



శాసన సభ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఎన్నికలలో పని చేస్తున్న వివిధ శాఖలు, వివిధ టీమ్ లు సమన్వయం తో, నిష్పక్షపాతంగా తమ విధులు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా సూచించారు. కేంద్ర ఎన్నికల స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోలీసు అబ్జర్వర్ లు విజయ్ సింగ్ మీనా, వినీత్ ఖన్నా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్వి.కర్ణన్, ఎస్.పి.అపూర్వ రావు తో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ మాట్లాడుతూ..

జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై చేపట్టిన చర్యలను పవర్ పాయింట్ ప్రైజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల నిర్వహణలో నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మునుగోడ్, నకిరేకల్, నాగార్జున సాగర్ నియోజక వర్గాలలో చేపట్టిన రూట్లు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటర్ల సంఖ్య, స్వీప్ ప్రచార కార్యక్రమాలు, ఎపిక్ కార్డుల పంపిణీ, ఓటరు స్లిప్పుల పంపిణీ, దివ్యాంగులు, 80 వయస్సు పైబడిన వారికి హెూమ్ ఓటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లు, అత్యవసర విభాగాల సిబ్బందికి 12-డి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలు, ఇప్పటి వరకు సీజ్ నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర వస్తువుల వివరాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో ఏర్పాట్లు, తిప్పర్తి మండలం అనిశెట్టి ధుప్పల పల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లపై, ఇవిఎం యంత్రాల ర్యాండమైజేషన్, పోలింగ్ సిబ్బంది వివరాలను, ఎన్నికల నిబంధనలను పాటించేలా ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలెన్స్, వీడియో వీవింగ్ టీములు నిర్వహిస్తున్న పనులను వివరించారు. సి.విజిల్ ద్వారా ఎన్నికల ఉల్లంఘనల పిర్యాదులు 469రాగా 100 నిమిషాలలో పిర్యాదులు పరిష్కారం చేసినట్లు వివరించారు.

ఎస్.పి.అపూర్వ రావు మాట్లాడుతూ....

ఎన్నికల ఏర్పాట్లలో తీసుకున్న బందోబస్తు చర్యలను, చెక్ పోస్టుల పనితీరును, సెక్యూరిటీ తదితర ఏర్పాట్లను వివరించారు. ఎన్నికల కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను ఈ నెల 30 వ తేదిన జరుగబోయే ఎన్నికలకు సంబంధించి పోలీస్ శాఖ పరంగా తీసుకున్నా చర్యలను స్పెషల్ అబ్జర్వర్ కు వివరించారు. ఎన్నికల సందర్భంగా డిపాజిట్ చేసిన ఆర్మ్స్ వివరాలు, గత అసెంబ్లీ ఎన్నికల లో నమోదు అయిన కేసుల వివరాలు తెలియజేశారు. జిల్లా లో ఉన్న నార్మల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసిన రూట్స్ ను, ఆర్మ్ రూట్ మొబైల్స్ వివరాలు తెలియజేశారు. సరి హద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లు ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కొనసాగుతాయని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఏ ఇన్సిడెంట్ జరిగిన తక్షణ చర్యలు చేపట్టేవిధంగా క్యూఆర్టి టీమ్ లు, సిఐ ల అధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ లు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు విధులలో ఉంటాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా నియమించిన సిబ్బంది వివరాలు తెలియజేశారు. స్ట్రాంగ్ రూం లలో పటిష్టమైన భద్రతా చర్యలు

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్

వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 15,16వ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుముల సైదులు, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు రామ్ బ్రహ్మాచారి, శ్రీ రామోజీ వెంకన్న చారి ఆధ్వర్యంలో సుమారు 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కొత్త తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి నకిరేకల్ గడ్డ నుండి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మేడిపల్లి శ్రీనివాస్, నర్సింగ్ దనమ్మ, నర్సింగ్ సుగుణమ్మ, బాల్నే సత్యం, పున్న యాదగిరి, ప్రవీణ్, తర్కోజు కృష్ణమాచారి, కోత్తోజు బిష్మచారి, పగిడోజు ఉపేంద్ర చారి, బసవోజు శ్రీనివాస చారి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే 1, 3వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెరుకు లక్ష్మి, డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కందాల బిక్షం రెడ్డి, చింత స్వాతి త్రిమూర్తులు పాల్గొన్నారు. అలాగే 18వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



దళిత బంధు జిల్లా కోఆర్డినేటర్ దైద పరమేశం, నాయకులు ఒంటెపాక సుందర్, గిద్దె అంజయ్య చెరుకు వెంకటాద్రి, ఒంటెపాక కిరణ్, బొంబాయి శ్రీను, దైద అఖిల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు

ఇంటింటి ప్రచారంలో సురేందర్‌రెడ్డి, జితేందర్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, పేద ప్రజల సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మునుగోడు మండలంలోని చల్మెడ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో వారు మాట్లాడారు. ప్రజలంతా కాంగ్రెస్‌కే జై కొడుతున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో మునుగోడు నియోజకవర్గం ను దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చి గెలిచిన తర్వాత మునుగోడు నియోజకవర్గానికి కేటీఆర్ చేసిన అభివృద్ధి ఎక్కడో చూపించాలని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల సొంత గ్రామానికి కూత పెట్టు దూరంలో ఉన్న చల్మెడ గ్రామంను అభివృద్ధి చేయలేనోడు నియోజవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని చెప్పడం నవ్వుకునే విధంగా ఉందని అన్నారు. రాజగోపాల్ రెడ్డి రాజనామా ఫలితంగానే నియోజకవర్గానికి రూ.560 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి రాజగోపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాతరాజు సత్తయ్య, ఉబ్బరబోయిన నరసింహ, గాదెపాక ప్రభాకర్, పగిళ్ల శ్రీరాములు, కొంక శంకర్, కొంక చంద్రయ్య, కొంక రాజు, కొంక రాము, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండమీది యాదయ్య ఉన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో బుధవారం వివిధ పార్టీల నుండి సుమారు వంద మంది కార్యకర్తలు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ ఏర్పుల అంజయ్య,గ్రామ శాఖ రేణుకుంట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ వివిధ శాఖాధిపతుల నియామకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజియూ ఇంజనీరింగ్, సైన్స్ కళాశాలల వివిధ శాఖలకు నూతన అధిపతులను నియమిస్తూ ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సైన్స్ కళాశాల బాటని విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా డా కె.ప్రేమ్ సాగర్, ఇంజనీరింగ్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్, హ్యూమానిటీస్‌కు ఎం. రామచంద్రుడు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌కు టీ.మౌనిక, మెకానికల్ ఇంజనీరింగ్‌కు కె.అశ్విని, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఏ. రాజేశ్వరిలను నియమిస్తూ ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. వీరు ఆయా శాఖలకు రెండేళ్ల పాటు ఆధిపతులుగా సేవలందించనున్నారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడాలన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి

నవతెలంగాణ-నాంపల్లి



ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాంపల్లి మండల కేంద్రంలో బుధవారం ఆమె కోడలు స్రవంతి, కూతురు రమ్యలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మునుగోడు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే మునుగోడు ప్రాంతం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, నక్క రవీందర్, జిల్లా నాయకులు ఇట్టం వెంకటరెడ్డి, ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నక్క శేఖర్, నాంపల్లి మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కోరె ప్రమీల మురళి, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కర్నే యాదయ్య, గౌరు కిరణ్, గంజి సంజీవ, కామిశెట్టి పాండు, పూల చక్రి, పంగ కొండయ్య, నాంపల్లి హన్మంతు, నాంపల్లి సంజీవ, గాదేపాక వేలాద్రి, నాంపల్లి సత్తయ్య, ఎదుళ్ల యాదగిరి, కర్నాటి మహాత్మ, పల్ల పర్వత రెడ్డి, కస్తూరి రాము, జైపాల్ రెడ్డి, నెరల్ల సైదులు, వంగూరి శివ, ఉడుత బిక్షం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే పట్టణ అభివృద్ధి

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని దేవరకొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకొండ పట్టణంలో 16వ వార్డులో ప్రచారం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అంతరం పట్టణంలోని వడ్డెర సంఘానికి చెందిన 40 కుటుంబాలు, దేవరకొండ మండలం పెద్ద తండాకు చెందిన 30 మంది, చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నేనా వత్ కిషన్ నాయక్ చిట్యాల సర్వయ్య ఏర్పుల గోవిందు యాదవ్, వైస్ చైర్మన్ రహాత్ అలీ, నీలరవికుమార్, బురన్ ఉన్నారు.

పింఛను కోసం వృద్ధుల గోస

నవతెలంగాణ-మునుగోడు

దేవుడు కరుణించిన పూజారి వరము ఇవ్వడు అన్న చందంగా పించను దారుల గోసలు మునుగోడు మండల కేంద్రంలో వర్ణాతీతంగా మారింది. పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎప్పుడు తీస్తారో ఎప్పుడు మూసివేస్తారో ఆ కార్యాలయంలో పనిచేసే అధికారులు సమయపాలన పాటించక పింఛన్ తీసుకునే వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు తపాల కార్యాలయం చుట్టూ పడిగాపులు కాస్తున్న పరిస్థితి దాపరించింది. తపాల కార్యాలయం వద్దకు వచ్చి గంటల తరబడి కూర్చున్న పింఛన్ ఇచ్చే అధికారులు రాకపోవడంతో పింఛన్దారులు వసస్థకు గురై స్పృహ కోల్పోతున్నారని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అధికారుల తీరుపై మండిపడ్డారు. పింఛన్ పంపిణీలో నిర్లక్ష్య వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికారుల తీరుపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ తెలిపారు.

దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు

- మనిషిలో మంచి పరివర్తన తెచ్చే నిలయాలుగా దేవాలయాలు మారాలి
- శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి
- పురాతన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలని అవి మనిషిలో మంచి పరివర్తన తెచ్చే నిలయాలు కావాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి అన్నారు.బుధవారం స్థానిక సూర్యాపేట శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో మూలవిరాట్ విగ్రహాల భద్ర పీఠం పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేవాలయాల్లో పూజలు ప్రసాదాలు కాకుండా ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉన్నాయని అవి అందరికీ మంచి చేసేలా ఉపయోగపడాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు వాల్మీకి వ్యాసుడు రాసిన రామాయణం భాగవతం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్వామి వారి ఆశీస్సులు అందుకొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. స్వామివారి పరిపూర్ణమైన అనుగ్రహంతో ఇక్కడ అనేక రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టుతున్నామని ముందు ముందు కూడా ఇలాగే కొనసాగిస్తామన్నారు. త్వరలోనే వెంకటేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణం చేపట్టుకుందామన్నారు. రామాయణంలో పక్షపక్షాదులను సమానంగా చూసిన చరిత్ర మనదే అన్నారు. రాష్ట్రంలోని పురాతన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అహోబిల జీయర్ స్వామి కృష్ణమాచార్యులు, దేవాలయ అర్చకులు నల్లన్ చక్రవర్తుల మురళీధరాచార్యులు, నల్లన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, దైవ సేవకులు ఉప్పల గోపాలకృష్ణయ్య, వీర్లపాటి సత్యనారాయణ, కొత్తపేట రామకృష్ణ, కందిమల్ల శంకర్, విజయ్ కుమార్, శ్రీరంగం సోమలక్ష్మి, పద్మ, శ్రీరంగం రాము పాల్గొన్నారు.

ఎంపీడీవో శంకరయ్య ఇంట్లో దొంగతనం



బంగారు వెండి ఆభరణాలు, నగదు అపహరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల ఎంపీడీఓ శంకరయ్య ఇంట్లో దొంగతనం జరిగింది.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం పొట్ట బత్తుల శంకరయ్య నేరేడుచర్ల ఎంపీడీఓగా పని చేస్తున్నారు. నేరేడుచర్ల ఆటోనగర్ కాలనీలో అంజలి స్కూల్ దగ్గర నివాసం వుంటున్నారు. తేదీ 18 11 20 23 న ఉదయం తన ఇంటి నుంచి బయల్దేరి సొంత పనిమీద నకిరేకల్ పట్టణం వెళ్లారు.తిరిగి 20న రాత్రి నేరేడుచర్లలోని తన ఇంటి వద్దకు వచ్చేసరికి ఇంటి ప్రవేశద్వారం తలుపు పగలగొట్టి తలుపు లేకుండా తాళం లేకుండా తలుపులు దగ్గరికి మూసిఉన్నాయి .లోపలికి వెళ్లి బెడ్ రూమ్ చూసేసరికి బీరువా ఫ్రిజ్ డోర్ ఓపెన్ చేసి ఉన్నాయి.బీరువాలో సుమారు బంగారపు నల్లపూసల గొలుసు 20 గ్రాములు, బంగారపు చెవి దిద్దులు 5 గ్రాములు. వెండి పట్టీలు 200గ్రాములు,. వెండి గిన్నెలు రెండు 150 గ్రాములు,వెండి రెండు చెంచాలు రెండు 100 గ్రాములు, నగదు 6300 ఎవరు గుర్తు తెలియని దొంగలు అపహరించారు.ఎంపీడీఓ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి ప్రదాత గాదరికి పట్టం కట్టండి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్‌ను మరోసారి ఆశీర్వదించి గెలిపించినట్టయితే నియోజకవర్గం అభివృద్ధి పథంలో కొనసాగుతుందని మండలపరిధిలోని అన్నారం ఎంపీటీసీ వంటల కృష్ణ అన్నారు.బుధవారం అన్నారం గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమపథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి పరుశరాములు, వార్డు సభ్యులు లావణ్య, సాగర్, సతీష్, రంజాన్, సామేల్, రాము తదితరులు పాల్గొన్నారు.

గాదరిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 30న జరిగే ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలకేంద్రంలో బుధవారం జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్ యాదవ్ పులిచిర్ల ప్రభాకర్,బైరబోయిన రామలింగయ్య, కాపా వెంకటేశ్వర్లు,చిల్లంచర్ల విద్యాసాగర్, దావుల గోపాల్, కనుక శ్రీనివాస్,పులిచెర్ల శ్రీరాములు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరుతూ వికలాంగుల విభాగం తరపున మండలంలోని ఏపూరులో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఆ సంఘం రాష్ట్ర నాయకులు నేంద్ర మల్లారెడ్డి మాట్లాడుతూ మరోసారి బీఆర్ఎస్‌కు ఓటేసి ఎమ్మెల్యేగా జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దామిడి శ్రీనివాస్,మల్లయ్య, రేణుక, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

బర్రెలక్కకు పోలీస్ రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కొల్లాపూర్ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థినిగా పోటీ చేస్తున్న శిరీష అలియాస్ బర్రెలక్కకు ఎన్నికల సంఘం అధికారులు పూర్తి రక్షణ కల్పించి ప్రచారాన్ని సాఫీగా కొనసాగించుకొనేలా తగు చర్యలు తీసుకోవాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు తక్షణమే నిందితులపై కఠిన చర్యలు తీసుకొని శిరీషకు సాయుధ బలగాలతో రక్షణ కల్పించాలని కోరారు.



కోదాడలో..

బొంత శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలు సాధించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి ఆశయాలు సాధించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవన్ లో సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డి వర్థంతి నిర్వహించారు. ఆయన ఫోటోకు పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, ప్రజా సంఘాల నాయకులు ఏసోబు, శ్రీనివాస్, తిరుపయా, వెంకన్న, సత్తిరెడ్డి, ఉపేందర్, రాంబాబు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనలో ముందుండాలి..

అమరవీరుల ఆశయ సాధనలో యువత ముందుండాలి అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ కోదాడ మాజీ డివిజన్ అధ్యక్షులు, తాడవాయి సింగిల్ విండో మాజీ చైర్మన్, సిపిఎం డివిజన్ నాయకులు, మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి 17వ వర్ధంతి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య, కోరుట్ల బ్రహ్మయ్య, కాసాని వినోద్, కామల్ల ప్రవీణ్, సైదులు, రామయ్య తదిరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రయివేట్ టీచర్ల మద్దతు బీఆర్ఎస్‌కే

- తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు గోపగాని లింగమూర్తి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రయివేట్ టీచర్ల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మేరీ మదర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ ఆదేశానుసారం పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కు తెలియజేస్తున్నట్టు తెలిపారు.ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రయివేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చిన సందర్భంగా మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు.ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 12 నెలల వేతనాలతో పాటు ఈఎస్ఐ, ఈపీఎఫ్, హెల్త్‌కార్డులు ఇన్సూరెన్స్ తదితర అంశాలపై సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.కరోనా కష్టకాలంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి యుడైస్ ప్రకారం ప్రతిఒక్కరికి ప్రతి నెల 25 కేజీల బియ్యం 2000 రూపాయల చొప్పున అందజేసి ఆదుకున్నారని అన్నారు. ఆకృతజ్ఞతా భావంతోనే తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రైవేట్ టీచర్లు అందరూ కృషి చేయాలని సూచించారు.ప్రతి ప్రయివేట్ ఉపాధ్యాయుడూ సైనికుడిలా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో తిరుమలగిరి, నాగారం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, అర్వపల్లి మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావు, చారి,మల్లేష్,యశ్వంత్, సురేష్, ఉపాధ్యాయ బృందం నాగరాజు, సతీష్, నబి, వీరమల్లు, శంకరయ్య, అశోక్,సుకన్య, ఉమా, సంధ్య, అనిత, స్వప్న, అనిత తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజురజిని రాజశేఖర్

నవతెలంగాణ-తిరుమలగిరి



రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల వల్ల తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే అగ్రగామిగా వెలుగొందుతుందని, తెలంగాణ ఆచరిస్తుంటే దేశం అనుసరిస్తుందని, భారతదేశం మొత్తం తెలంగాణ వైపే చూస్తుందని, తెలంగాణ సంపూర్ణ అభివృద్ధి కేసీఆర్ సారథ్యంలోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ అన్నారు.ఈ సందర్భంగా ఆమె బుధవారం మాట్లాడుతూ బీటెక్ విద్యను చదువుకున్న నేను తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మొదటిసారి నూతనంగా ఏర్పడిన తిరుమలగిరి మున్సిపాలిటీ నుండి కౌన్సిలర్‌గా గెలిచి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యాయని తెలిపారు.తాను ఎన్నికైన నాటి నుండి నేటి వరకు పరిపాలన గావిస్తూ మున్సిపాలిటీలో సమస్యలకు తావు లేకుండా ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ సహకారంతో రూ.60కోట్లతో అభివృద్ధి పనులు చేసుకోగలిగామన్నారు.రూ. 5 కోట్ల తో మున్సిపాలిటీ నూతన భవనం, రూ.2 కోట్లతో వేజెండ్ నాన్ వెజ్ మార్కెట్,రూ.15 కోట్లతో సీసీరోడ్లు, డ్రయినేజీ ఆడిటోరియం, రూ.40 కోట్లతో 2.0 పథకం కింద మంచినీటి టైర్లు పైప్‌లైన్ నిర్మాణాలు ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోగలిగామన్నారు.ఇదంతా సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సహకారంతో జరిగిందన్నారు. వీరి పరిపాలనలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కొనసాగడం సంతృప్తికరంగాఉందన్నారు. పదేండ్లలోనే నియోజకవర్గాన్ని సమృద్ధిగా సస్యశ్యామలం చేసి అభివృద్ధికి కేరాఫ్ తుంగతుర్తి అనే విధంగా గాదరి కిశోర్‌కుమార్ చేసి చూపించారన్నారు. ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి ..రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగాలంటే కేసీఆర్‌సారే రావాలన్నారు.నియోజకవర్గ అభివృద్ధి పథంలో కొనసాగాలంటే గాదరి కిశోరే రావాలన్నారు. ఇంతమంచి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన మన నాయకుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ కారు గుర్తుకు మరోసారి ఓటేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని విజ్ఞప్తి చేశారు.

జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కాంగ్రెస్ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో, మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో నారాయణ ప్రవీణ్ రెడ్డి, అనంతారం గ్రామంలో గజ్జెల సైదిరెడ్డి, నాగులపాటి అన్నారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను, కాంగ్రెస్ మానిఫెస్టోను గ్రామస్థులకు వివరించారు. ఈ సందర్భంగా సురేష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ దోపిడీ రాజ్యం పోయి.. ఇందిరమ్మ రాజ్యం రావాలని హస్తానికి ఓటు వేసి భారీ మెజారిటీతో దామన్నను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండలి జ్యోతిపిచ్చయ్య, నాయకులు ఆకారపు సైదులు, నకెరేకంటి యోగి, నాగయ్య, సందీప్, మీసాల నవీన్, గాజుల కిరణ్, శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, సాగర్ రెడ్డి, లింగారెడ్డి, రాజేష్, కన్నయ్య, నరేష్, వేణు, సంతోష్, గురవయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయాలు భ్రష్టుపట్టాయి

- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

అనేక పోరాటాలు, ఉద్యమాలు, నిరంతరం ప్రజల కోసం పనిచేసిన చరిత్ర సీపీఐ(ఎం) పార్టీకి ఉందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం చిట్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 19 సీట్లలో సీపీఐ(ఎం) అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వీరు గెలవడం అవసరమని ప్రజలు, మేధావులు, చరిత్ర తెలిసిన వారు భావించడం తమకు కొండంత బలం ఇస్తుందని అన్నారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో అర్థం కాని పరిస్థితి నెలకొందని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం బాధాకరమన్నారు. ఉచిత కరెంటు ఇవ్వడం సీపీఐ(ఎం) పోరాట ఫలితమేనని సీతారాములు అన్నారు. బషీర్ బాగ్ ఉదంతం అనంతరం ప్రభుత్వాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని ధ్యాస వచ్చిందని పెన్షన్లు, ఇండ్ల స్థలాలు అనేక పోరాటాల ఫలితంగానే అవి పేదలకు దక్కాయని పేర్కొన్నారు. లిసీఎం తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరికాదు:లి నకిరేకల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న సీఎం కేసీఆర్ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరైన పద్ధతి కాదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో సిపిఎం పార్టీ పోటీలో ఉన్నప్పటికీ లేదనడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య రూరల్ కమిటీ కార్యదర్శి అరూరి శ్రీనివాసులు, శీలా రాజన్న పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమీషనింగ్, హోమ్ ఓటింగ్, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాట్ల అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్ షోకు ప్లకార్డులతో నిరసన



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ పట్టణంలో కేటీఆర్ రోడ్‌షోకు బుధవారం నిరసన సెగ తగిలింది.చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీని మర్చిపోయారని నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఏ మొకం పెట్టుకొని ఓట్లు అడుగుతారని రాచకొండ భార్గవ్ అన్నారు.రేపు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కచ్చితంగా ఓడగొడుతామని హెచ్చరించారు. ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సందర్భంలో రాచకొండ భార్గవ్,పున్న శివ,ఎర్ర శ్రవణ్,ఎర్ర దిలీప్,ఐతరాజు శ్రీకాంత్‌లను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు.

కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను ఆదరించండి



చట్టసభలకు కమ్యూనిస్టులను పంపండి. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-రామన్నపేట

వికలాంగుల సమస్యల పరిష్కారం కొరకు 39 అంశాల డిక్లరేషన్ ను తన మ్యానుఫెస్టోలో చేర్చిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను ఆదరించి చట్టసభలకు పంపించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వికలాంగులు ఎదుర్కొంటున్న 39 రకాల సమస్యలను తాను మేనిఫెస్టోలో చేర్చమని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు విన్నవించినప్పటికీ ఏ పార్టీ కూడా ఈ 39 అంశాల డిక్లరేషన్ దాని మేనిఫెస్టోలో చేర్చకపోవడం వికలాంగులపై ఆ పార్టీలకు చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు.ఒక్క పార్టీ వికలాంగుల 39 అంశాల డిక్లరేషన్ తన మేనిఫెస్టోలో చేర్చిందని ఈ విషయాన్ని జిల్లాలోని అందరు వికలాంగుల సోదరీ సోదరీమణులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, శ్రీపాతి అంజయ్య చారి, కొండగడప బాషయ్య, కొన్నూరు వాస్, పాల్గొన్నారు.

ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండలంలోని జాల గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కాలేజ్ సుమలత ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500 కే గ్యాస్ అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాల గ్రామ శాఖ అధ్యక్షులు శ్రవణ్ , ఉపసర్పంచ్ నర్సింహులు, వార్డుసభ్యులు బాలచారి, మండల మహిళా నాయకురాలు విజయబాయి, పాల్గొన్నారు.

ముగ్గురు అభ్యర్థులది ఒకే పంచాయతీ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఈ నెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ముగ్గురు అభ్యర్థులది ఒకే మండలం ఒకే గ్రామపంచాయతీ కావడం గమనార్హం.మునుగోడు నుంచి మొత్తం39 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా వీళ్ళల్లో ప్రధాన పార్టీలైన సీపీఐ(ఎం), బీఆర్ఎస్, బీజేపీల నుంచి పోటీ చేస్తున్న దోనూరు నర్సిరెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చలమల్ల కృష్ణారెడ్డి సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేలు ఉమ్మడి గ్రామపంచాయతీకి చెందిన వారే. కాంగ్రెస్‌అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిది నకిరేకల్ నియోజకవర్గంలోని నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామం. సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిది నారాయణపురం మండలం ఉమ్మడి సర్వేలు గ్రామపంచాయతీ పరిధిలోని నాగంవారి గూడెం. నాగంవారి గూడెం గ్రామం ప్రస్తుతం అల్లందేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలో ఉంది.బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిది ఉమ్మడి సర్వేలు గ్రామపంచాయతీ పరిధిలోని లింగంవారిగూడెం, లింగంవారిగూడెం ప్రస్తుతం ప్రత్యేక పంచాయతీగా కొనసాగుతుంది.బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిది సర్వేలు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని మల్లారెడ్డిగూడెం. మల్లారెడ్డి గూడెం ప్రత్యేక కొనసాగుతుంది. ముగ్గురిదీ ఒకే మండలం ఒకే పంచాయతీ కావడం విశేషం.

పైళ్ల శేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలి



నవతెలంగాణ-వలిగొండరూరల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనిత కోరారు. బుధవారం మండలంలోని గొల్నేపల్లి గ్రామాలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తుందన్నారు.వాటితో పాటు శేఖర్‌రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు అత్యధిక ఓట్లు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు శివశాంత్‌రెడ్డి, జువ్వి మంజుల, గూడూరు శ్రీధర్‌రెడ్డి, ఆవులనర్సింహ, కల్కురినర్సింహ, తోట శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మల్లేష్, యాదయ్య, మల్లారెడ్డి, జయకుమార్, భిక్షపతి, జలందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు పెద్దపీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-తుర్కపల్లి

యాదవ కులస్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పెద్దపీట వేసిందని రాష్ట్ర షిప్ అండ్ గోట్స్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, డీసీసీబీ చైర్మెన్ గొంగడి మహేందర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలకేంద్రంలోని జేఎం ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ యాదవుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు నమ్మకానికి మంచి పేరు ఉందని, తెలివిగల వాళ్ళన్నారు. గొర్ల పథకం ద్వారా కొన్ని గ్రామాల్లో గొర్రెల యూనిట్లు అందజేసినట్లు, మిగతా గ్రామాల్లో కూడా అందజేస్తామని తెలిపారు. ఒక యూనిట్‌కు రూ. 1,05000 నుండి రూ.1,75,000 వరకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. యాదవులకు గొర్రెల పథకం ద్వారా ఆదాయం, రాష్ట్రానికి ఆదాయం పేరు వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. కేసీఆర్ యాదవులకు గౌరవాన్ని పెంచారనా్రను. మంత్రివర్గంలో చోటు, రాజ్యసభ రాజ్యసభకు చోటు, రాష్ట్రంలో ఆరు ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చారన్నారు. మండలంలో ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, ఎంపీటీసీలు, మండలఅధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా, గ్రామ అధ్యక్షులుగా పదవులను కల్పించారన్నారు. త్వరలో సౌభాగ్య లక్ష్మి పథకం అందజేసి మహిళలందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్‌గౌడ్, పల్లెపాటి సత్యనారాయణ ముదిరాజ్, యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్‌చైర్మెన్ మెడబోయిన కాటమరాజు, కౌన్సిలర్ గుండెబోయిన అనిల్‌కుమార్, యాదవ సంఘం మండలఅధ్యక్షుడు సీతరాజు, ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం, సర్పంచ్ నాంసాని సత్యనారాయణ ,నాయకులు రేఖల రమేష్‌యాదవ్, గంగుల శ్రీనివాస్, సీరబోయిన వెంకటేష్ నర్సింలు మేకల బాలకృష్ణ, పరమేష్‌యాదవ్, ఏసబోయిన రాజయ్య, దాసరి నరసింహులు,సీత నారాయణ, నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి గెలిస్తే ప్రజల పక్షాన నిలబడ్తారు



నవతెలంగాణ-రామన్నపేట

సీపీఐ(ఎం) అభ్యర్థులను ఎమ్మెల్యేగా గెలిపించి చట్టసభల్లోకి పంపిస్తే ప్రజల పక్షాన నిలుస్తారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశ, అవినీతికరమైన రాజకీయాలకు నకిరేకల్ ప్రజలు ఓటు ఆయుధంతో స్వస్తి చెప్పాలని కోరారు. కమ్యూనిస్టు శాసన సభ్యులు లేని చట్ట సభలు పుస్తకాలు లేని గ్రంథాలయాలవంటివన్నారు.డబ్బు, మద్యం ప్రలోభాలను చేదించి కమ్యూనిస్టు అభ్యర్థి బొజ్జ చిన వెంకులును గెలిపించాలని కోరారు.నకిరేకల్‌లో జరిగిన బీఆర్ఎస్ బహిరంగసభలో ముఖ్యమంత్రి కమ్యూనిస్టులు పోటీలో లేరు మాకు ఓట్లు మాకు వేయాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మఖ్యమంత్రి స్థాయిలో ఉండి అలా మాట్లాడడం సరికాదన్నారు.ఏకదాటిగా 50 ఏండ్లపాటు నకిరేకల్ ప్రజలు సీపీఐ(ఎం)ను ఆదరించారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపేందర్, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, మీర్ ఖిజా అలి, వైస్ ఎంపిపి నాగటి ఉపదర్, కల్లూరి నగేష్, వేముల సైదులు, మేడబోయిన శ్రీనివాస్, పులి భిక్షం, మేడి గణేష్, భిక్షంరెడ్డి, తొలుపునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్నవెంకులును అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీసభ్యులు గన్నెబోయిన విజయ భాస్కర్ మాట్లాడుతూ చట్టసభలో పేదల గొంతు ఉండాలంటే ప్రజలు కమ్యూనిస్టులను ఆదరించాలన్నారు. పాలకులను సక్రమమార్గంలో పెట్టేందుకు బొజ్జ చిన్న వెంకులుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు మేడబోయిన శ్రీనివాస్, ముశం నరహరి, అనుగ్రారేడ్డి, ఇస్తారి, వల్లమల్ల రమేష్, ఈపూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల.ఐలయ్య గెలుపు కోరుతూ పలు వార్డులలో, పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.పత్తి చేలలో కూలీలను కలిసి పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎగిడి.శ్రీశైలం, ఎగిడి. లక్ష్మణ్ , ముదిగొండ.శ్రీకాంత్, బండ. శీను,సిద్ధులు, వెంకటేశు, పాషా, బాబా, బరిగే. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడేదే కమ్యూనిస్టులు

- చట్టసభలకు సీపీఐ(ఎం) అభ్యర్థులను పంపండి
- ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

చట్టసభలకు సీపీఐ(ఎం) అభ్యర్థులను పంపడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని పెద్దబండ, ఆర్టీసీ కాలనీ, చర్లపల్లి, కతాల్ గూడ బీటీఎస్‌లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ జరిగిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన కొనసాగుతుందని ప్రతిపక్షం లేకుండా ఏకపక్షంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి సలీం మాట్లాడుతూ నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కార మార్గం ప్రజా పోరాటాలే అని నమ్మి నిరంతరం రైతులు, కూలీలు, మహిళలు, మైనారిటీల హక్కుల రక్షణ కోసం పనిచేస్తున్న ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. నిరంతరం రైతులు, కార్మికుల హక్కుల సాధన కోసం పనిచేస్తున్న ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. బుధవారం ఆయన నల్లగొండ భాస్కర్ టాకీస్ భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో ప్రచారం చేస్తూ మాట్లాడారు. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు దండెం పల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గాదె



నర్సింహ, పాక లింగయ్య, భూతం అరుణ, పోలె సత్యనారాయణ, కాసర్ల గౌతమ్ రెడ్డి, దేవి,మన్నే శంకర్, నరేందర్, శ్రీరంగం, సాగర్ల మల్లయ్య రామచంద్రు,ఉంగరాలు సైదులు సంజీవరెడ్డి, వెంకన్న,విజయ్ కుమార్, సబెరా బేగం, లింగస్వామి పాల్గొన్నారు.

కేసీఆర్ మాటలు నమ్మే స్థితిలో ప్రజలులేరు

- సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నారమ్మగూడెం గ్రామంలో బీఆర్ఎస్ వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలతో కలిసి బీఆర్ఎస్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అంతకు ముందు వెంపాడు గ్రామానికీ చెందిన బీఆర్ఎస్ పార్టికి చెందిన ఐదుగురు వార్డు మెంబర్లు మారో ఇరవై మంది కార్యకర్తలు తుమ్మడం గ్రామంలో యడవల్లి రంగశాయిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బుర్రి పరమేష్ బత్తుల సుజయ్ బైరెడ్డి విక్రమ్ రెడ్డి లంకెల సీతారామరెడ్డి మోహన్ రెడ్డి సామా వెంకటరాములు చిట్టి మల్ల సైదులు చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం జడ్పిటిసి నందికొండ పరమేశ్వరి మట్టారెడ్డి కొండ శ్రీనివాస్ రెడ్డి యడవల్లి వల్లబ్ రెడ్డి నూకల వెంకటరెడ్డి కుందూరు లక్ష్మారెడ్డి బొల్లం శ్రీనివాస్ పోలే రవి నర్సింగ్ విజయకుమార్ పోతుగంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించండి

తరువాయి..

సమస్యలను తీర్చేందుకు రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి పదేండ్లకాలంలో 20 కోట్ల నిరుద్యోగుల భర్తీ ఎక్కడ చేశావో చూపించాలని కేంద్ర ప్రభుత్వానికి సవాలు విసిరారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో మళ్లీ ఎర్రజెండా రాజ్యం కోసం సీపీఐ(ఎం) ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ప్రత్యర్థులకు దీటుగా గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, ఎంపీటీసీ చాపల మరయ్య, గట్టుపల్ కార్యదర్శి కర్నాటి మల్లేశం, ధనంజయగౌడ్, బొట్టు శివకుమార్ పాల్గొన్నారు.

సక్రమంగా పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

తరువాయి..

గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్‌కేంద్రాలో 60 శాతం వెబ్‌క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని సూచించారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు, అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక, ఎంసీసీ నోడల్ ఆఫీసర్, డీఎఫ్ఓ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మిని గెలిపించాలని పలువురు సీపీఐ(ఎం) ముఖ్య నాయకులు కోరారు. బుధవారం హుజూర్ నగర్ లోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన సీఐటీయూ అనుబంధ జనరల్ బాడీ సమావే శంలో నాయకులు హాజరై మాట్లాడారు. ప్రజలంతా సిఐటియు బలపరిచిన సిపిఐఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సై దులు, ఎస్కే. యాకోబు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రమా, సీఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, మండల కార్యదర్శి పి. హుస్సేన్, నాయకులు ఎలక సోమయ్య గౌడ్, చెరుకు ఏకలక్ష్మి, ఎండి రన్ మియా, రాంమ్మూర్తి, వరలక్ష్మి, బాలాజీ నాయక్, సుజాత, కోటేశ్వరరావు, బాలశౌరెడ్డి, వేణు, సైదా హుస్సేన్ పాల్గొన్నారు.



కేసీఆర్ ఉద్యోగం పోతేనే యువతకు ఉద్యోగాలు

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రంలో కేసీఆర్ ఉద్యోగం పోతెనే మన యువతకు ఉద్యోగాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మంగళపల్లి, నరసింహపురం, తాటికల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌లో నిధులు, నియామకాలు, నీళ్లు ఇవ్వలేదన్నారు. కేసీఆర్ ఉద్యోగం పోతెనే మన యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, నాయకులు గాధగోని కొండయ్య, మిర్యాల చంద్రశేఖం పాల్గొన్నారు.



పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే



• సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తడకమళ్ళ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 200 మంది సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తడకమళ్ల గ్రామం చైతన్యవంతమైనదని దోపిడీలు భూస్వాములకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేశారని చెప్పారు. నాటి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. బూర్జువ పార్టీ అయినా కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టి ఓట్లు కొనాలని చూస్తున్నారని విమర్శించారు. సామాజిక సేవా ముసుగులో రాజకీయం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పేదల పక్షాన పోరాడే నాయకులను ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. యువజన నాయకుడు కుసుమ సుదర్శన్ రెడ్డి , చెనగాని అబ్బాస్ , నగేష్, సుధీర్, నాగరాజు, సంతు, దేవకమ్మ, వెంకటయ్యకళమ్మ ఆధ్వర్యంలో 200 మంది సిపిఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్, ఉప సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య, నగేష్, జిల్లోజు పుల్లయ్య, శ్రీను, గుంటి శ్రీను, పంగా అశోక్, గోపాల్ దాస్ సైదులు, జానమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్



పేదలకు సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని ఆ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పహిల్వాన్‌పురం, టేకులసోమారం, ఎదుల్లగూడెం, ప్రొద్దటూరు, మాందాపురం, కంచనపల్లి, రెడ్లరేపాక, దాసిరెడ్డిగూడెం, అక్కంపల్లి, నాతాళ్లగూడెం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు.పదేండ్ల కింద గత ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. వారు పదవుల కోసమే తాపత్రయ పడే వారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యమకారుడే ముఖ్యమంత్రి కావడంతో ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా పేదలకు,రైతులకు సబ్బండ వర్గాల వారికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.వృద్ధులకు ఆసరా పెన్షన్, రైతులకు 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ అందజేస్తూ వారికి బాసటగా నిలిచారని, పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇళ్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి, దళితులకు దళితబంధు, బీసీ కులాలకు బీసీబంధు లాంటి సంక్షేమ పథకాలు అందజేస్తూ అండగా నిలిచారన్నారు.దేశంలోనే ఏ రాష్ట్రంలోనే లేని సంక్షేమపథకాలు ప్రవేశ పెట్టారని, వచ్చే ఎన్నికల్లో కారుగుర్తుకు అత్యధిక ఓట్లు వేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం పహిల్వాన్‌పురంలో యువకులు వివిధ పార్టీల నుండి శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, వంగాలవెంకన్న, తుమ్మల వెంకట్‌రెడ్డి, సురకంటి వెంకట్‌రెడ్డి, పనుమటి మమత నరేందర్‌రెడ్డి, వలుసం రమేష్,కీసర్ల సత్తిరెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, ఎలిమినేటి జంగారెడ్డి, బద్దం సంజీవరెడ్డి, కుసంగి రాములు,మొగుళ్ల శ్రీనివాస్, కునపురి కవిత పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు భరోసా

• కాంగ్రెస్ సాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు బరోసా పథకం ద్వారా నిరుద్యోగులకు ప్రతి నెల రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తుందని నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఈ సందర్భంగ గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలతో, కోలాట విన్యాసాలతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా జయవీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ లను 100రోజులలో అమలు చేస్తుందని, బిసి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అని అన్నారు. యువతకు బరోసా పథకం ద్వారా మొదటి ఏడాదిలోనే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తుంది, నిరుద్యోగులకు ప్రతి నెల 4000 రూపాయల భృతి ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి సీపీఐ(ఎం)ను గెలిపించండి

• సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం సీపీఐ(ఎం) నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ఆ పార్టీ భువనగిరిఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.బుధవారం ఆ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి, బొల్లెపల్లి, ఆకుతోటబావితండ, సూరేపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న భువనగిరి నియోజకవర్గం విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు లాంటి సమస్యలతో సతమతమవుతూ అభివృద్ధికి నోచుకోక పాలకుల చేతిలో వివక్షకు గురైందన్నారు.. నియోజకవర్గంలో సంవత్సరాలు గడుస్తున్నా జిల్లా కేంద్రం ఏర్పడి ఏడేండ్లవుతున్నా నేటికీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లేకపోవడం, ఇంజనీరింగ్ మిగతా ఉన్నతమైన విద్య ప్రభుత్వరంగంలో ఏర్పాటు చేయకపోవడం చాలా దారుణమన్నారు. వైద్యం కూడా ఈ ప్రాంత ప్రజలకు అందడం లేదని, ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా హైదరాబాద్ కు పోవడం తప్ప ఇక్కడ వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు .కేసీఆర్ హామీలన్ని నీటిమూటలుగానే మిగిలాయని విమర్శించారు. సంక్షేమ పథకాలు గతంలో ప్రకటించినవి అమలు చేయడంలో అధికార బీఆర్ఎస్ విఫలమైందని విమర్శించారు.50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజల అభివృద్ధి,సంక్షేమాన్ని మరిచి మరొకసారి అవకాశం ఇవ్వమని అడగడం సిగ్గుచేటని విమర్శించారు.కేంద్రంలో బీజేపీ ప్రజల బతుకులను నాశనం చేసి, ధరలు పెంచి, ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రయివేట్‌పరం చేస్తూ దేశాన్ని అమ్మాలని చూస్తున్న ఆపార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండలకార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు అబ్బులాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, నాయకులు వీర్లపల్లె ముత్యాలు, గంటపాక శివ, బొల్లెపల్లి కిషన్ పాల్గొన్నారు.

చట్టసభలకు సీపీఐ(ఎం) అభ్యర్థులను పంపండి

• ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



చట్టసభలకు సీపీఐ(ఎం) అభ్యర్థులను పంపడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని పెద్దబండ, ఆర్టీసీ కాలనీ, చర్లపల్లి, కతాల్ గూడ బీటీఎస్‌లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ జరిగిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన కొనసాగుతుందని ప్రతిపక్షం లేకుండా ఏకపక్షంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి సలీం మాట్లాడుతూ నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కార మార్గం ప్రజా పోరాటాలే అని నమ్మి నిరంతరం రైతులు, కూలీలు, మహిళలు, మైనారిటీల హక్కుల రక్షణ కోసం పనిచేస్తున్న ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. నిరంతరం రైతులు, కార్మికుల హక్కుల సాధన కోసం పనిచేస్తున్న ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. బుధవారం ఆయన నల్లగొండ భాస్కర్ టాకీస్ భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో ప్రచారం చేస్తూ మాట్లాడారు. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు దండం పల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గాదె నర్సింహ, పాక లింగయ్య, భూతం అరుణ, పోలె సత్యనారాయణ, కాసర్ల గౌతమ్ రెడ్డి, దేవి,మన్నె శంకర్, నరేందర్, శ్రీరంగం, సాగర్ల మల్లయ్య, రామచంద్రు,ఉంగరాలు సైదులు సంజీవరెడ్డి, వెంకన్న,విజయ్ కుమార్, సబెరా బేగం, లింగస్వామి పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వం మారాలి

• మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

నవతెలంగాణ-బీబీనగర్



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు .మండలంలో జైనపల్లి, గూడూరు, అన్నంపట్ల,ఎర్రబెల్లితండా, బట్టుగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం కుంబం అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ఆధికారం చేపట్టిన తర్వాత కచ్చితంగా అమలు చేస్తుందన్నారు.అనంతరం వివిధ పార్టీలకు చెందిన యవత కుంబం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈకార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, గూడూరు గ్రామసర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి,నాయకులు పొట్టోళ్ళ శ్యామ్‌గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, పాలకూర శ్రీనివాస్,జానా సత్యనారాయణ,దండం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఉద్యోగం పోతేనే యువతకు ఉద్యోగాలు



• కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రంలో కేసీఆర్ ఉద్యోగం పోతేనే మన యువతకు ఉద్యోగాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మంగళపల్లి, నరసింహపురం, తాటికల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌లో నిధులు, నియామకాలు, నీళ్లు ఇవ్వలేదన్నారు. కేసీఆర్ ఉద్యోగం పోతేనే మన యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, నాయకులు గాధగోని కొండయ్య, మిర్యాల చంద్రశేఖర్, మాలె నవీన్, బచుపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



చండూర్ :బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బీజేపీ ముఖ్య కార్యకర్తలు, యువకులు జిల్లా నాయకులు కొత్తపాటి సతీష్, కౌన్సిలర్ గుంటి వెంకటేశంతో సహా 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన ముఖ్యులలో జిట్టగోని బాలు, పగిళ్ళ శివ, వేముల పవన్, గురిజ శివ, పగిళ్ళ పవన్, కల్లెట్ల సురేష్, రమేష్, నలపరాజు శంకర్, పోలోజు సురేష్, సాయి, భూక్యా సైదులు, సురిగి శ్రీధర్, చెరిపల్లి వేణు, తలారి సాయి, పొట్టిపాక నాగరాజు, ముశం రాములు, కంచర్ల కిరణ్, పొలాది అంజయ్య, గజం ఉమేష్, చెరిపల్లి నాగరాజు, ముశం మల్లిఖార్జున్, ఇడికుడ శేఖర్,ఆదెపోజు సత్యనారాయణ, రాము, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, జిల్లా నాయకులు యెతిపు మధుసూదన్ రావు, అన్నెపర్తి యాదగిరి, ఏనుగు వెంకట్ రెడ్డి, కొత్త అంజిబాబు, రాపోలు జగదీష్, ఇడికోజు నాగరాజు, రాపోలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)అభ్యర్థి మల్లులక్ష్మీకి ఓటేసి గెలిపించండి



- ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీకి ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఓటర్లను కోరారు. నేరేడుచర్ల పట్టణంలోని పాతనేరేడుచర్లలో బుధవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలైనా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాలు, దళితబంధు, బీసీబంధు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా కేసీఆర్ మాత్రం కోట్లు పెట్టి అసెంబ్లీ భవనం ప్రగతి భవనం కట్టుకున్నారన్నారు.మిషన్ భగీరథ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని, నేరేడుచర్ల మండలకేంద్రం, పట్టణకేంద్రంలో ఎక్కడ కూడా మిషన్ భగీరథపైపుల నుండి నీరు రావడం లేదన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఉండదని, రైతులు ధాన్యం అమ్ముకుంటే ఐకేపీ కేంద్రాలవద్ద, మిల్లర్ల వద్ద పడికాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వం కలిగిన ఈ ప్రాంతం పార్టీకి కంచుకోటన్నారు.అరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారని, ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు.ప్రజల మధ్య ఉండి ప్రజాసేవ చేశారని, అలాంటి వారసత్వాన్ని కాపాడుకోవాలంటే పార్టీ అభ్యర్థి మల్లు లక్ష్మీని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, పార్టీ పట్టణకార్యదర్శి కె.నగేష్, కుంకు తిరుపతయ్య,అనెగంటి మీనయ్య, పాతూరుశ్రీనివాసరావు, ఎడ్ల సైదులు, బొల్లెపల్లిశ్రీను, గుర్రంఏసు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్‌కుమార్ రెడ్డివి దిగజారుడు రాజకీయాలు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉత్తంకుమార్‌రెడ్డివి దిగజారుడు రాజకీయాలని, చాణుక్య పోల్ ఒపీనియన్ సర్వేకుకు చెందిన స్వామిని తాను కిడ్నాప్ చేసినట్లు వచ్చిన వార్తలు ఎటువంటి నిజం లేదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చాణిక్య పోల్ సర్వే ఒపీనియన్ కు చెందిన స్వామి సృజన జూలై 2023 నుండి తన వద్ద పనిచేస్తున్నారని గత కొన్ని నెలలుగా ఎన్నికలపై టీం సర్వే నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ పోల్ సర్వే నిర్వాహకులకు సంబంధించిన పుటేజీలు ఆధారాలు వీడియోలు మెసేజీలు వాయిస్



రికార్డులు ఫోన్ కాల్స్ సాక్షాలు వివరాలుతన వద్ద ఉన్నాయన్నారు. మంగళవారం రాత్రి కె.వి ఎస్టేట్ నుండి వెళుతున్న క్రమంలో స్వామిని చూసి తాను ఫోన్ కాల్ చేస్తే తన వద్దకు వచ్చారన్నారు. తన టీంతో వస్తున్నానని చెప్పి ఒకరే రావడంతో కార్లో ఎక్కించుకున్నానన్నారు. గత మూడు రోజుల నుండి తనకు వారు టచ్ లో లేరన్నారు స్వామిని తన కిడ్నాప్ చేశానని మొత్తం ఉత్తం కుమార్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నాడని దీనిలో ఏమాత్రం కూడా వాస్తవం లేదన్నారు. అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప ఇటువంటి నీతి మాలిన రాజకీయాలు తగవన్నారు. ఏది ఏమైనా ప్రజలే ఉత్తమ తగిన గుణపాఠం చెప్తారని అన్నారు ఈనెల 23వ తేదీన 10 గంటలకు కేటీఆర్ హుజూర్నగర్ పట్టణంలో లింగగిరి రోడ్డు నుండి మిర్యాలగూడ రోడ్డు వరకు రోడ్ షో నిర్వహిస్తారని మిర్యాలగూడ రోడ్లో కార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు మేధావులు ప్రజలు టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలి అన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో తిరుమలగిరి మండలం కోక్యానాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు గుగులోతు రాజేందర్, మహేందర్, రాజు, రవీందర్, రమేష్, శ్రీను వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బుధవారం బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ లోకి చేరారు.నూతనంగా పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మండల నాయకులు, మార్కెట్ డైరెక్టర్ యాకూబ్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బూర్జువా, భూస్వామ్య పార్టీలను ఓడించండి

- సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లిసైదులు

నవతెలంగాణ-మోతె

ఎన్నికల్లో బూర్జువా, భూస్వామ్య పార్టీల అభ్యర్థులను ఓడించాలని సీపీఐ(ఎం) కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు ఓటర్లకు పిలుపునిచ్చారు.బుధవారం మండలపరిధి లోని సిరికొండ, లాల్‌తండా ,పేదరాజ తండా, బీక్యాతండా,రాఘవపురం ఎక్స్ రోడ్డులో ప్రచారం నిర్వహించి మాట్లాడారు.కమ్యూనిస్టులు అసెంబ్లీలో లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు.కమ్యూనిస్టులు గెలిచి చట్టసభలు చేరితే కార్మిక, కర్షకులు,



బడుగు, బలహీన వర్గాలు, దళితులు, మైనార్టీల పేదల సమస్యలపై తమ గళాన్ని వినిపిస్తారన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏండ్లవుతున్నప్పటికీ పేదల జీవితాల్లో మార్పు రాకపోవడం విచారకరమన్నారు.అవకాశవాద విధానాలకు పాల్పడుతున్న పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేడ్చెర్ల జిల్లా నాయకులు కీలుకాని లక్ష్మణ్, మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీనివాస్, గుంటగాని ఏసు ,కిన్నెర పోతయ్య, నాగంమల్లయ్య,చర్లపల్లి మల్లయ్య, నాయకులు జంపాల స్వరాజ్యం, ఎడమ పద్మ జిల్లాపల్లి రాజు, కాంపాటి గురవయ్య ,బోడపట్ల హుస్సేన్, వజిత్ అలీ, నాగమ్మ పాల్గొన్నారు.



26న రోడ్ షో ను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భువనగిరి పట్టణ కేంద్రంలో ఈ నెల 26వ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే రోడ్ షోను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారు.బుధవారం పోచంపల్లి పట్టణకేంద్రంలో కోదండ రాంరెడ్డి పెద్దన్న భవనంలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఈనెల26న భువనగిరి పట్టణ కేంద్రంలో జరిగే రోడ్‌షో కార్యక్రమానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నట్లు తెలిపారు జిల్లావ్యాప్తంగా సమస్యల పైన తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, జిల్లా అభివృద్ధి కోసం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి పాదయాత్ర చేసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజా సమస్యలపైనే పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు.జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లాలో విద్య వైద్యం కుంటుపడిందని కనీసం జిల్లాకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయలేని స్థితిలో గత పాలకులు ఉన్నారన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిని కూడా అత్యవసర సేవలు చేయడంలో కూడా విఫలమయ్యారన్నారు.విద్య, వైద్యం కోసం జిల్లా ప్రజలు హైదరాబాద్‌కు వెళ్లి కళాశాలలో విద్యనభ్యసిస్తూ వైద్యం కోసం లక్ష రూపాయలు ఖర్చు చేస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా అభివృద్ధి చెందడంలో చాలా వెనకబాటుకు గురైందన్నారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం అత్యవసర వైద్య సేవలు అందించడం కోసం అనేక పోరాటాల నిర్వహిస్తున్న పార్టీ అభ్యర్థులను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి హైదరాబాద్ మాజీ కార్యదర్శి రఘుపాల్,పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, మధు, బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు జంగయ్య, రమేశ్, భిక్షపతి, సాయి, నాయకులు మల్లారెడ్డి, నవీన్ ,జంగారెడ్డి, రాజు, లక్ష్మయ్య కమలమ్మ, పురుషోత్తంరెడ్డి, భిక్షపతి, నర్సింహ పాల్గొన్నారు.

కుట్రల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- డీసీసీబీ చైర్మెన్ గొంగడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం



కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే రాష్ట్రాన్ని అమ్మేస్తారని, కుట్రల కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని డీసీసీబీ చైర్మెన్ గొంగడి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఆ పార్టీ నాయకులు ప్రజా ధనాన్ని దాచుకోవడం, దోచుకోవడమే చూస్తున్నారని. గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మర్యాల, గోవింద్ తండా, తిమ్మాపూర్, సోలిపేట, జలాల్పూర్, బొమ్మలరామారం లో బుధవారం పర్యటించారు.ఆయనకు వివిధ గ్రామాల ప్రజలు డప్పు చప్పుళ్ళు మంగళహారతులతో, గాజా మాలతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.గిరిజన తండాలో, గ్రామాలలో, మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు.గ్రామ సమస్యలను మహేందర్‌రెడ్డికి దృష్టికి తీసుకురాగ సానుకూలంగా స్పందించారు.అనంతరం వారు మాట్లాడుతూ. నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తానని ప్రజలు నిండు మనసుతో మూడవసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.చేసేదే చెప్తానని మాయమాటలు చెప్పి మాయమయ్యే వ్యక్తులకు ఓటు వేసి తరువాత పరేషాన్ కావద్దనీ సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూర్తి రామచంద్రారెడ్డి, హరి శంకర్ గౌడ్,ఎంపీపీ సుధీర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్,సింగిల్ విండో చైర్మెన్ బాలనర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్,రామిడి రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

నవతెలంగాణ-కట్టంగూర్



నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ కోరారు. మంగళవారం రాత్రి మండలంలోని పిట్టంపల్లి, ఇస్మాయిల్ పల్లి, భాస్కర్లబావి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై బొజ్జ చిన్న వెంకులు సమరశీల పోరాటాలతో కృషి చేసారన్నారు. నర్రా రాఘవరెడ్డి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ఉద్యమాలు చేశారని తెలిపారు. నకిరేకల్ 50 సంవత్సరాల పాటు కమ్యూనిస్టులు పరిపాల చేసిన చరిత్ర ఉందన్నారు. నర్రా రాఘవరెడ్డి, నోముల నరసింహయ్యలు ప్రజా సమస్యలపై గళమెత్తి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందాలని గుర్తు చేశారు. ప్రభుత్వాలు నిర్బంధాలు ప్రయోగించిన సందర్భంలో అండగా నిలబడి ఆదుకున్న సిపిఎం పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి పింజర్ల సైదులు,లకపాక రాజు, యన్న నర్సిరెడ్డి, చిలుముల రామస్వామి, మురారి మోహన్,కక్కిరేణి రామస్వామి, జాల రమేష్,పందుల లింగయ్య దండేంపెల్లి శ్రీనివాస్,గుడుగుంట్ల రామక్రిష్ణ, మాద సైదులు ఉట్కూరు శ్రీను,గోలి స్వామి,పెంజర్ల కృష్ణ జాల ఆంజనేయులు ముస్కు రవీందర్,దేవేందర్,యనమళ్ళ ప్రవీణ్, చిలుకూరు సైదులు, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం అహంకారానికి బుద్ధి చెబుతాం

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీఎం కేసీఆర్ అహంకారానికి, నిరంకుశత్వానికి, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నార్కట్‌పల్లి మాధవ ఎడవల్లి, నెమ్మాని, తొండ్లయి, చిన్నతుమ్మలగూడెం,అక్కినవల్లి, పల్లెపహాడ్ బెండల్ పహాడ్,



అమ్మనబోలు గ్రామాల్లో సీపీఐ(ఎం) నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులుతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ పట్టణంలో సీఎం కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో అహంకారపూరితంగా సీపీఐ(ఎం) అభ్యర్థి బరిలో లేరని కామ్రేడ్లు బీఆర్ఎస్‌కు ఓటేయాలని చెప్పడంపై ఆయన తప్పు పట్టారు. నకిరేకల్ నియోజకవర్గం అంటేనే కమ్యూనిస్టులకు అడ్డా అని, కమ్యూనిస్టు ఎమ్మెల్యేలతోనే ఇప్పటివరకు అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. చేనేత, కల్లుగీత, గొర్రెలు మేకలు, మత్స్య, రజక, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, క్షౌర, వడ్డెర, బుడిగ జంగాలవృత్తుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తాం అని హామీ ఇచ్చారు. వృత్తులలో వస్తున్న ఆధునిక పద్ధతుల ద్వారా నిధులు తీసుకొచ్చిఆ కుటుంబాలను ఆదుకుంటాం. బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తాం. అని చెప్పారు. సమభావన మహిళా సంఘాల సభ్యులకు రావాల్సిన వడ్డీలేని రుణాలు, ఉచిత గ్యాస్అందించడానికి కృషి చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా దళిత, గిరిజన వాడల్లో ప్రత్యేకంగా అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాం.ముస్లీం, క్రైస్తవ మైనార్టీ హక్కుల పరిరక్షణ కోసం అండగా నిలబడతామన్నారు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు తీసుకువచ్చి ఆదుకుంటాం అని చెప్పారు. రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకలుగా ఏర్పాటు చేయిస్తాం. ప్రతి మండల కేంద్రంలో పిహెచ్సీ ఆస్పత్రిని 40 పడకలుగా ఏర్పాటు చేస్తాం.24 గంటలపాటు వైద్య సదుపాయం అందుబాటులోకి తెస్తాం అని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో.జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు మండల వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మాజీ కార్యదర్శి గాలి నరసింహ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, ఎస్.కె నన్నే సాబ్ దండు రవి, జల యాదమ్మ, పంగ భిక్షం, మంద గోపాలు, భగవంతరెడ్డి కృష్ణారెడ్డి, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, రెడ్డిపల్లి రఘు, ఢిల్లీ శ్రీకాంత్ గంట పాపిరెడ్డి మిరియాల రాములు ,సభ్యులు ఆమనగంటి పద్మ ,మాడగొని సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు భరోసా

నవతెలంగాణ-పెద్దవూర

రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు బరోసా పథకం ద్వారా నిరుద్యోగులకు ప్రతి నెల రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తుందని నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల



ప్రచారంలో మాట్లాడారు. ఈ సందర్భంగ గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలతో, కోలాట విన్యాసాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జయవీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను 100రోజులలో అమలు చేస్తుందని, బిసి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అని అన్నారు. యువతకు బరోసా పథకం ద్వారా మొదటి ఏడాదిలోనే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తుంది, నిరుద్యోగులకు ప్రతి నెల 4000 రూపాయల భృతి ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చండూర్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బీజేపీ ముఖ్య కార్యకర్తలు, యువకులు జిల్లా నాయకులు కొత్తపాటి సతీష్, కౌన్సిలర్ గుంటి వెంకటేశంతో సహా 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన ముఖ్యులలో జిట్టగోని బాలు, పగిళ్ళ శివ,



వేముల పవన్, గురిజ శివ, పగిళ్ళ పవన్, కల్లెట్ల సురేష్, రమేష్, నలపరాజు శంకర్, పోలోజు సురేష్, సాయి, భూక్యా సైదులు, సురిగి శ్రీధర్, చెరిపల్లి వేణు, తలారి సాయి, పొట్టిపాక నాగరాజు, ముశం రాములు, కంచర్ల కిరణ్, పాలాది అంజయ్య గజం ఉమేష్, చెరిపల్లి నాగరాజు, ముశం మల్లిఖార్జున్, ఇడికుడ శేఖర్,ఆడెపోజు సత్యనారాయణ, రాము, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, జిల్లా నాయకులు యెత్తపు మధుసూదన్ రావు, అన్నెపర్తి యాదగిరి, ఏనుగు వెంకట్ రెడ్డి, కొత్త అంజిబాబు, రాపోలు జగదీష్, ఇడికోజు నాగరాజు, రాపోలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పేదలపక్షాన పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తడకమళ్ళ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 200 మంది సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తడకమళ్ల గ్రామం చైతన్యవంతమైనదని దోపిడీలు భూస్వాములకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేశారని చెప్పారు. నాటి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. బూర్జువ పార్టీ అయినా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో విద్యార్థులు డబ్బులు ఖర్చు పెట్టి ఓట్లు కొనాలని చూస్తున్నారని విమర్శించారు.



సామాజిక సేవా ముసుగులో రాజకీయం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పేదల పక్షాన పోరాడే నాయకులను ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. యువజన నాయకుడు కుసుమ సుదర్శన్ రెడ్డి , చెనగాని అబ్బాష్ , నగేష్, సుధీర్, నాగరాజు, సంతు, దేవకమ్మ, వెంకటయ్య,కళమ్మ ఆధ్వర్యంలో 200 మంది సిపిఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్, ఉప సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య, నగేష్, జీల్లోజు పుల్లయ్య శ్రీను, గుంటి శ్రీను, పంగా అశోక్, గోపాల్ దాస్ సైదులు, జానమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లు లక్ష్మి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-పాలకీడు

ఎన్నికలు సమీపిస్తున్న వేళ హుజూర్నగర్ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం పాలకీడు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనేక గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు నిర్వహించి మాట్లాడారు. చట్టసభల్లో ఎర్రజెండా ప్రాతినిధ్యం లేకపోతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రజా సమస్యల పట్ల మాట్లాడలేని అభ్యర్థులను నేడు అసెంబ్లీలో చూస్తున్నామని, ప్రజా సమస్యలను చర్చించాల్సిన చట్టసభలను బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నీరు కార్చాయన్నారు. ఒకరినొకరు తిట్టుకోవడానికి ప్రాధాన్యమిస్తున్న వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. గతంలో ఈ ప్రాంతంలో అరబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యేలుగా ఉండి అందించిన సేవలను గ్రామ గ్రామాన గుర్తు చేశారు. ఉమ్మడి నేరేడుచర్ల ఎంపీపీగా పారేపల్లి శేఖర్ రావు, ప్రస్తుతం మండలంలో గెలిచిన ఎంపీటీసీ వెంకటయ్య, పిఎసిసి వైస్ చైర్మన్ మటేష్ చేసిన చేస్తున్న పనులను గుర్తించాలన్నారు. మీ



అమూల్యమైన ఓటును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై, ఈవీయంలో మూడో నెంబర్ పై వేయాలని, సూచించారు. మండలంలోని గుడి గుంట పాలెం, సింగారం, ఎల్లాపురం, పాలకీడు, సజ్జాపురం, కల్మెట్ తండా, కోమటికుంట, అన్నమయ్య గూడెం, బెట్టే గూడెం, నాగిరెడ్డిగూడెం, బత్తల పాలెం, అలింగాపురం గ్రామాల్లో పర్యటించారు. ప్రచారంలో కార్యకర్తలతో కలిసి ఆడి పాడి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందుకట్ల అనంత ప్రకాష్, ఎంపీటీసీ దొంగలి వెంకటయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మాట్టేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు, సజాపురం మాజీ సర్పంచ్ ధనమూర్తి, మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్ రావు, రమేష్, యేసు రత్నం, వడ్డే సైదయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మార్పు రావాలంటే సీపీఐ(ఎం) గెలవాలి

● సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి అభివృద్ధి చెందాలంటే, అన్ని రంగాల్లో మార్పు రావాలంటే సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆపార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని తాతానగర్, ప్రగతినగర్, బంజారాహిల్స్, గంజ్, అర్బన్‌కాలనీ, హనుమాన్‌వాడలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఆరు గ్యారెంటీలను ఇస్తుందని, కానీ ఏడో గ్యారెంటీగా పొరపాటున నువ్వు గెలిస్తే పార్టీ ఫిరాయించానని మాట ఇస్తారని ప్రజలు ప్రశ్నించాలని కోరారు.ప్రజా సమస్యలపై పోరాడే దమ్ము కమ్యూనిస్టులకు ఉందన్నారు.భువనగిరి పట్టణం అభివృద్ధి చెందలేదని, చర్చకు ఎక్కడైనా సిద్ధమని పేర్కొన్నారు.కనీసం పట్టణంలో టౌన్‌హాల్ లేదని తెలిపారు. ప్రతిరోజు మంచినీరు ఇవ్వలేని స్థితిలో



భువనగిరి పట్టణం ఉందన్నారు. నిరుద్యోగులు, హైదరాబాద్కు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలలో ప్రశ్నించేతత్వం పోరాడే శక్తి ఉన్న సీపీఐ(ఎం)కు ఓటేసి గెలిపించాలని కోరారు.కార్మికులకు, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు.పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న నేటి వరకు పట్టించుకోలేదన్నారు.బస్తీ దవాఖానలు సీపీఐ(ఎం) చేసిన పోరాట ఫలితంగానే వచ్చాయన్నారు. ప్రభుత్వం తెలంగాణ ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొడుతూ చిచ్చుపెట్టాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు వడ్డే కృష్ణ, పల్లేర్ల గంగయ్య, ఆరే విజయ్‌కుమార్, అజయ్‌సింగ్,భాగ్య, కొత్తపల్లి లలిత పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉండే ఎర్రజెండాను గెలిపించాలి

● సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజలకు అండగా ఉండే ఎర్రజెండాను గెలిపించాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల, శాంతినగర్, లకారం, అనంతగిరి మండల కేంద్రం అమీనాబాద్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బతుకులు మారాలంటేసిపిఎం అభ్యర్థి అయినతనను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు రాగానేకాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఓట్ల కోసం అబద్ధాలు ప్రచారం చేస్తూ కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారని



అన్నారు.ఎన్నికల్లో బూర్జువ, భూస్వామ్య పార్టీలను ఓడించాలని కోరారు. అవకాశ వాద విధానాలకు పాల్పడుతున్న పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్య పరిష్కారం కోసం పోరాటాల నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ, మిట్టగడుపుల ముత్యాలు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు, ఆరే రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించడం ఖాయం

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల నుండివస్తున్న అనూహ్య స్పందన చూస్తుంటే మంత్రి జగదీశ్‌రెడ్డి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఆయన సతీమణి సునీతరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక 23 వ వార్డ్ లో కౌన్సిలర్ సౌమ్య జానీతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ చేసిన అభివృద్ధిని ప్రజలే తిరిగి చెబుతున్నారుని, ఇలాంటి అభివృద్ధి చరిత్రలో చూడలేదని ప్రజలు చెప్పడం హర్షణీయమని పేర్కొన్నారు.డిసెంబర్ మూడో తారీఖునే సూర్యాపేటకు, తెలంగాణాకు అసలైన దీపావళి పండుగని తెలిపారు.అభివృద్ధి తో సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న కేసీఆర్,జగదీష్‌రెడ్డి లను హ్యాట్రిక్ విజయంతో గెలిపించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారని తెలిపారు. ఊహించని రీతిలో అభివృద్ధి జరిగిందని, అడిగిన అడగని ఎన్నో సంక్షేమపథకాలను ప్రజలకు అందించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు.



సర్వే చేయించుకున్నాడు.. ఒక్క పైసా ఇవ్వలేదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చాణిక్య పిఓపి ఫోన్ ఒపీనియన్ ఏజెన్సీ తో సర్వే చేయించుకున్నాడు ఒక్క పైస ఇవ్వలేదని ఏజెన్సీ నిర్వాహకులు స్వామి సృజన తెలిపారు అంతేకాకుండా ఏజెన్సీ నిర్వాకుడైన స్వామిని షఫీ అనే వ్యక్తితో మంగళవారం కిడ్నాప్ చేయించి వదిలి పెట్టాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గత రెండు నెలలుగా తమతో సర్వే చేయించుకొని తమకు రావలసిన డబ్బులు ఇవ్వకపోవడంతోనే తాను ఇబ్బంది పడ్డామని అదేవిధంగా ఉత్తంకుమార్‌రెడ్డి సర్వే చేయాలని కోరగా ఒప్పుకున్నామన్నారు

Format C-2

(for political party to publish in website, Newspapers, TV)
Declaration about criminal antecedents of candidates set up by the party:
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
*Name of Election : **STATE LEGISLATIVE ASSEMBLY -2023**
Name of State/UT : **TELANGANA**

Sl No	Name and address of candidate	Name of the constituency	Pending criminal cases		Details about cases of conviction for criminal offences	
			Name of the Court, Case No. & status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed
1	**JULAKANTI RANGA REDDY**	**MIRYALA GUDEM - 88**	Judicial First Class Magistrate at Nidamanoor, Nalgonda District 76/2017 (case in PT vide CC No.37/ 2019) Trail	143, 188, 341, r/w149 IPC – PS: (Vijayapiri (T)	Nill	Nill

Format C-2

(for political party to publish in website, Newspapers, TV)
Declaration about criminal antecedents of candidates set up by the party:
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
*Name of Election : **STATE LEGISLATIVE ASSEMBLY -2023**
Name of State/UT : **TELANGANA**

Sl No	Name and address of candidate	Name of the constituency	Pending criminal cases		Details about cases of conviction for criminal offences	
			Name of the Court, Case No. & status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed
1	**DONURI NARSIREDDY**	**MUNU GODE - 93**	Medchal Court 566/2023 Pending	498-A IPC and Sec 3&4 DP act - PS: Pet Baseerabad, Cyberabad	Nill	Nill

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా జంపాల అంజయ్య

నవతెలంగాణ-చివ్వెంల



కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా వట్టి ఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన జంపాల అంజయ్యను నియమించారు.బుధవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ నియామకపత్రం అందజేశారు. అనంతరం జంపాల అంజయ్య మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా నియమించడానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్‌కు, పార్టీ మండల అధ్యక్షులు వీరన్నకు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేములపల్లి వాసుదేవరావుకు,చింతమల్ల రమేష్‌కు,యల్కపల్లి వెంకన్నకు, వెన్న మధుకర్‌రెడ్డికి, గోగుల ఈదయ్యకు, వీరబోయిన మహేష్‌కు,వీరబోయిన సైదులుకు, దొనకొండ మహేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికలలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పార్టీ అభివృద్ధి కోసం సైనికుడిలా పని చేస్తానని తెలిపారు.

డెక్కన్ సిమెంట్స్‌లో ప్రజారోగ్యంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-పాలకీడు

బుధవారం మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో సంస్థ యాజమాన్య పర్యవేక్షణలో, సమీప గ్రామాల మహిళలకు మరియు పాఠశాల విద్యార్థినులకు, ఆరోగ్యము, పరిశుభ్రత మరియు పారిశుధ్య అవగాహన సదస్సును నిర్వహించారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీ యన్.శ్రీనివాస రాజు, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ యస్.నాగ మల్లేశ్వర రావ్ లు కార్యక్రమాన్ని ప్రారంభించి తగు జాగ్రత్తలు తెలిపారు. ఇట్టి అవగాహన కారక్రమానికి నేరెడుచర్ల ప్రభుత్వ వైద్యలు పి.నాగిని సంభందిత విషయాల పైన మహిళలకు, విద్యార్థినులకు విలువైన ఆరోగ్య సంరక్షణ పద్ధతుల మీద అవగాహన కలిగించారు.అనంతరం అవగాహన సదస్సులో పెద్దయెత్తున పాల్గొన్న 250 మంది మహిళలు, విద్యార్థినులకు ఐరన్, క్యాల్షియం వంటి విలువైన విటమిన్లు, స్యానిటరీ లిక్విడ్, ప్యాడ్స్, సబ్బులు, న్యాప్కిన్స్, డెట్టాల్ లాంటి స్యానిటేషన్ వస్తువుల తో కూడిన ఆరోగ్య సంరక్షణ కిట్లను పంపిణీ చేశారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా విజయభాను కళాసమితి ప్రచారం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో బుధవారం విజయ భాను కళా సమితి జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య, ఉపాధ్యక్షులు ధనియాకుల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సూర్యాపేట నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గుంటగండ్ల జగదీష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో జగదీష్ రెడ్డి 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయభాను కళా సమితి మహిళా ఉపాధ్యక్షులు చల్లా గోవర్ధనమ్మ, నారాయణ రఘునాథమ్మ, సభ్యులు నారాయణ పుల్లారెడ్డి, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు నకిరేకంటి భార్గవ్, నకిరేకంటి మైసయ్య, నకిరేకంటి సైదులు, దొంతగాని సైదులు, నకిరేకంటి బుజ్జయ్య, పిండిపోలు అయోధ్య, మండాది సుదీర్, దొంతగాని అశోక్, కృష్ణయ్య, శేఖర్, వైకుంఠచారి పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనతోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని నల్గొండ పార్లమెంటు సభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పిట్టల రవి తన అనుచరులతో కలిసి స్థానికంగా ఉత్త మ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల లో అత్యధికంగా ఎమ్మెల్యేలను గెలుపొంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు సాముల జైపాల్ రెడ్డి, కోతి సంపత్ రెడ్డి,ఆదెర్ల శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, భాస్కర్ , రాగూర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ యొక్క ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించి, డమ్మీ బ్యాలెట్ బాక్స్ తో ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బిచ్చు నాయక్,అల్వాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శ్రేణుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం మర్రిగూడ మండలం చర్లగూడెం గ్రామంలో సిపిఐ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎరుకల యాదయ్య,మారగోని యాదయ్య, వల్లపు భాస్కర్,ఎరుకల జంగయ్య,సంక బుడ్డి, వెంకటయ్య, శేఖర్,వెంకటయ్య,అలివేలు,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాదులను ఓడించి..పోరాడే వాళ్లను గెలిపించండి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ఎన్నికల్లో అవకాశ వాదులను ఓడించి పోరాడే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి కోరారు.బుధవారం గట్టుప్పల్ మండలం వెల్మకన్నె,గట్టుప్పల్,తెరెడ్డిపల్లి, శేరిగూడెం,కమ్మగూడెం, కొండాపురం, ఇడికుడ, దొనిపాముల,నెర్మట,తాస్కానిగూడెం, బోడంగపర్తి,పుల్లెంల గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడారు.మునుగోడు ప్రజలను ఓట్లు అడిగే హక్కు కేవలం కమ్యూనిస్టులకే ఉందన్నారు.బీఆర్ఎస్,బీజేపీ,కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు అడిగే నైతికహక్కు లేదన్నారు.అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న ఆ పార్టీల అభ్యర్థులకు బుద్ధి చెప్పాలన్నారు.ఎర్రజెండా వ్యక్తులను గెలిపిస్తే చట్టసభల్లో పేదల గురించి ప్రభుత్వాలను నిలదీస్తామన్నారు.చట్టసభల్లో పేదల గురించి మాట్లాడే వారే లేకపోవడం బాధాకరమన్నారు.వామపక్ష ప్రజాతంత్రశక్తులు సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చాపల మారయ్య,కర్నాటి మల్లేశం,బొట్టు శివ, అయిత రాజు విజయ్,రాజశేఖర్ అశ్విని,శ్రీను,గొల్లూరి శ్రీశైలం,నరసింహపాల్గొన్నారు.

గెలుపు పై ఎవరి ధీమా వారిదే

● ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శాసనసభ ఎన్నికలలో గెలుపుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎవరి ధీమా వారిదే. ఒకవైపు ఎన్నికల తేదీ 30 దగ్గరికి వచ్చేసింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే గొంగిడి. సునీత ,డీసీసీబీ చైర్మెన్ గొంగిడి. మహేందర్‌రెడ్డి మేమే గెలుస్తున్నామని దీమా వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల. ఐలయ్య, ఏ. సంజీవరెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి. నరసింహులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే సునీత చేసిందేమీ లేదన్నారు.నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా బీర్ల. ఐలయ్య పేద ప్రజలకు కరోన సమయంలో నిత్యవసర సరుకులు అందజేశారని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని వివరిస్తున్నారు.మరోవైపు ఎమ్మెల్యే. సునీత, డీసీసీబీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి స్వాతంత్రం సిద్ధించాక దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ 11 సార్లు గెలిచి ప్రజలను పట్టించుకోలేదని, నాపై పోటీ చేస్తున్న అభ్యర్థి అసత్య ప్రచారాలు చేస్తూ నీలాపనిందలు వేస్తున్నాడని,ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్,బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి.సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక, బైరాన్ నగరము ,రాఘవపురం, రాజనగరం, పటేల్‌గూడెం,గుడ్లగూడెం, శ్రీనివాసపురం, శివలాల్ తండాలలో ఇటీవల ఎమ్మెల్యే సునీత విస్తృత ప్రచారం నిర్వహించారు. నేను నీతికి మారుపేరు, అవినీతికి పోలేదు, నా భర్త ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సహకారంతో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రైవేట్ కంపెనీల ద్వారా



ఉద్యోగాలకు కల్పించాలని తెలిపారు. గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్న యువతకు ఉచితంగా కోచింగ్, భోజన వసతి కల్పించి, పుస్తకాలు పంపిణీ చేశానని గుర్తు చేశారు.బీసీబంధు, దళిత బంధు తరహాలో గౌడబంధు పథకం ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళిక రూపొందిం చారన్నారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు బూడిద. భిక్షమయ్యగౌడ్ ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి సుధగాని హరిశంకర్‌గౌడ్, ఎమ్మెల్యే గెలుపు కోసం వారి చుట్టాలతో, స్నేహితులతో ఓటు వేయించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.ఎమ్మెల్యే సునీత ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందన్నారు.మూడోసారి గెలుస్తుందని దీమా వ్యక్తం చేస్తున్నారు.

గొంగిడి సునీతను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడిసునీతామహేందర్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఏసిరెడ్డి. మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ యువజనకమిటీ, విద్యార్థి విభాగం,సోషల్ మీడియా కమిటీ సభ్యులు విస్తృత ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో గుండ్లగూడెం గ్రామశాఖఅధ్యక్షులు గంపల.విజయ్‌కుమార్, జనరల్ సెక్రెటరీ బీమగానివెంకటేష్ ,వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గొంగిడి సునీతతోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి తోనే ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్మెన్ వస్పరి. శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం మహిళా విభాగము అధ్యక్షురాలు సీస. మహేశ్వరి అన్నారు. ఆలేరు పురపాలక సంఘంలో బుధవారం ఎమ్మెల్యే సునీత గెలుపు కోరుతూ గెలిపించాలని కోరుతూ వార్డులలో పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో భాగంగా, ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డుల్లో ఎమ్మెల్యే గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి గెలుపు కై నిరంతరం ప్రజలలో ఉంటూ కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారని వివరించారు. ఆలేరు అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన సునీత మహేందర్‌రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మూడోసారి కారు గుర్తు పై ఓటు వేసి మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచి,ఆలేరు అభివృద్ధికి బాటలు వేసుకుందామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ డైరెక్టర్ పంతం. కృష్ణ, కౌన్సిల్ సభ్యులు సీసా రాజేష్, బింగి. లతా రవి, మోర్తాల. రమణారెడ్డి, మొరిగాడి. ఇందిరా, సత్తయ్య,అంజన్ కుమార్, బింగి. గణేష్, సువర్ణ ,రేణుక, అరుణ, జ్యోతి, బాలమణి, పద్మా తదితరులు పాల్గొన్నారు.





సీపీఐ(ఎం)ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీపీఐ(ఎ) మునుగోడు అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలోని కొత్తగూడెం, పుట్టపాక,గుజ్జ,శేరిగూడెం గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.దోనూరు నర్సిరెడ్డి ని గెలిపిస్తే చట్టసభల్లో పేదల గురించి ప్రశ్నిస్తారన్నారు.అవినీతి పాలకులను నిలదీస్తారన్నారు.పేదల సంక్షేమ పథకాలు అమలు చేసే వరకు ఉద్యమిస్తారన్నారు.కోటీశ్వరులను గెలిపిస్తే పెట్టుబడి దారులు,వ్యాపారాల గురించి మాట్లాడతారు తప్ప పేదల గురించి పట్టించుకోరన్నారు.ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి దోడ యాదిరెడ్డి,సీనియర్ నాయకులు సర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి,వర్కల చంద్రశేఖర్,దోనూరు బుచ్చిరెడ్డి, భాస్కర్‌రెడ్డి,ఎలమందరావు,ఉడుత గాలయ్య,చెరుకుపల్లి నర్సింహ,బొమ్మగాని శంకరయ్య,చాడ నర్సింహ, కేసిరెడ్డి యాదవరెడ్డి,శివశట్టిలాలయ్య,పంకర్ల యాదయ్య, సుదర్శనాచారి, కర్తాల భిక్షమయ్య పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం

- టూరిస్ట్ హబ్‌గా సూర్యాపేటను మారుస్తా
- గిరిజన బంధు, బీసీబంధునూ కొనసాగిస్తాం
- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

2014లో వేసిన ఓటు సూర్యాపేటలో దౌర్జన్యాలు రౌడిజం లేకుండా చేసిందని జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వల్లబాపురం, ఉండ్రు గొండ గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో ఎన్నిక ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యమన్నారు. మానవీయ కోణంలో పనిచేసే ముఖ్యమంత్రి దేశంలో కేసీఆర్ మాత్రమే అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్ ,రైతుబంధు ,రైతు బీమా, 24 గంటల కరెంట్ వంటి పథకాలు ప్రపంచంలో ఎక్కడా లేవన్నారు. గత రెండు పర్యాయాలు చెప్పిన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. కుటుంబ పెద్దలా ఇంట్లో ఎవరికి ఏమి కావాలో ఆలోచించే నాయకుడు కేసీఆర్ అన్నారు . పేదల ప్రభుత్వం బిఆర్ఎస్ కాపాడుకోవడానికి ప్రతి ఒక్క కార్మికులు,కర్శకులు నడుం బిగించాలన్నారు. 2014, 18లో సూర్యాపేట ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చానన్న మంత్రి, సూర్యాపేటలో జిల్లా చేయడంతో పాటు, ట్యాంక్ బండ్, రహదారుల విస్తరణ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేయడంతో పాటు హామీ ఇవ్వకపోయినా మెడికల్ కాలేజ్ తెచ్చి అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చానని చెప్పారు.. 2014 ముందు సూర్యాపేటలో రాజ్యమేలిన రౌడీయిజం, దౌర్జన్యాలను తరిమి కొట్టానని చెప్పారు. ఆనాడు వ్యాపారులు పారిపోతే.. నేడు సూర్యాపేటకు వ్యాపార సంస్థలు క్యు కడుతున్నాయి అన్నారు. తాను టాక్స్ లు వేయడానికి టైగర్ ని కాదన్న మంత్రి, సూర్యాపేట ప్రజలకు సేవకుడిని మాత్రమేనన్నారు.ముసలి పురుగులు గాండ్రించినా చేసేది ఏమీ లేదన్న మంత్రి, ఓటు అనే ఆయుధంతో పులులను శాశ్వతంగా సూర్యాపేట నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనతో అమలు చేసిన దళిత బందును కొనసాగించడంతోపాటు గిరిజనబంధు, బీసీబంధునూ అందజేస్తామన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే డ్రై పోర్టు తీసుకొస్తానని తెలిపిన మంత్రి, డ్రైపోర్టుతో వేలాదిమందికి ఉపాధి లభించడంతోపాటు, సూర్యాపేట ఆర్థికముఖచిత్రమే మారనున్నట్లు తెలిపారు. ఉర్లు గొండ, లింగమంతుల స్వామి, పిల్లలమర్రి ,ఫనిగిరి దేవాలయాలు, మూసి ప్రాజెక్టుల సమూహన్ని కలిపి టూరిస్ట్ హబ్ గా సూర్యాపేటను తీర్చిదిద్దుతా నని పేర్కొన్నారు. మూసి ప్రాజెక్టులో బోట్ హౌజ్ లను నిర్మించి, పర్యాటకులకు స్వర్గధామంగా మూసి ప్రాజెక్టును మారుస్తానని హామీ ఇచ్చారు. వీటితోపాటు పది వేల మంది యువత కు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పారిశ్రామిక పార్క్ ఎర్పాటు చేస్తామని, మెడికల్ కాలేజ్ తరహాలో ఐటీ టవర్లను నిర్మించి ఐటీ ఉద్యోగాలను మూడు వేలకు విస్తరిస్తానని తెలిపారు.కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమవుతామన్న మంత్రి, కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.పలు కార్యక్రమాలలో ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, జడ్పీటీసీ భూక్య సంజీవ్ నాయక్, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ మారినేని సుదీర్ రావు, అబ్బులు గౌడ్, గుర్రం సత్యనారాయణ రెడ్డి, భాష, రౌతు నరసింహారావు, రావిచెట్టు సత్యం,బైరు రవీందర్, పల్లేటి శైలజ నాగయ్య, జటంగి నాగరాజుతదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు గొంగిడి. మహేందర్‌రెడ్డి సమక్షంలో శాయిగూడెం 2వ వార్డు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో అ లం ఎా ల . శా ం తి క్ ం వ ా ం ్ , వ ం ం దో ఎా క్ . కరుణాకర్,ముదేపాకభాస్కర్,ముదేపాకభాను,ముదేపాకమధు,శ్రీరాములన వీన్,అంగడి. ప్రవీణ్, ముదేపాక.గణేష్,ముత్యం.రామచందర్ ఉన్నారు.

ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ నిర్వహించిన ఎన్నికల అబ్జర్వర్ మహేశ్వరన్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా జనరల్ అబ్జర్వర్ సీఎన్ మహేశ్వరన్ సమక్షంలో 94-భువనగిరి, 97- ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకుగాను భువనగిరి రిటర్నింగ్ అధికారి కార్యాలయములో 642 బ్యాలెట్ యూనిట్లు, 321 కంట్రోల్ యూనిట్లు, 359 ఏవిప్యాట్ లకు ర్యాండమైజేషన్, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు గాను ఆలేరు రిటర్నింగ్ అధికారి కార్యాలయములో 772 బ్యాలెట్ యూనిట్లు, 386 కంట్రోల్ యూనిట్లు, 432 వివిప్యాట్ యంత్రాలకు ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ఆలేరు రిటర్నింగ్ అధికారి జి వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్ పాల్గొన్నారు



పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఎన్నికల నిర్వహణలో భాగంగా జనరల్ అబ్జర్వర్ సీఎన్.మహేశ్వరన్ బుధవారం ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి మోటకొండూరు మండలం దిలావర్పూర్, మోటకొండూరు, కాటేపల్లి, చాడ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి వసతులను పరిశీలించారు.

ప్రతి ఒక్కరూ దంతాలను కాపాడుకోవాలి

- దంత వైద్యులుబి డా.సోనాలి, డా.బి.అంజలి

నవతెలంగాణ-రామన్నపేట

తిన్న ప్రతిసారి దంతాలను పలుమార్లు పరిశుభ్రపరచుకుంటూ కాపాడుకావాలని దంత వైద్యులు డా. బి. సోనాలి, డా, బి. అంజలి విద్యార్థులకు అవగాహన కల్పించారు.బుధవారం మండలంలోని ఎన్నారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో డెంటల్ క్యాంప్ నిర్వహించారు. నార్కట్‌పల్లి కామినేని వైద్య కళాశాల దంత వైద్యులు పాఠశాలలో 81 మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థులను పరీక్షించి వారికి తగు సూచనలు, సలహాలు చేశారు. పిల్లలు దంతాలను ఎలా శుభ్రం చేసుకోవాలో చెప్పారు. చాక్లెట్లు, ఐస్ క్రీములు లాంటి ఇతర జంక్ ఫుడ్ ను తినకూడదని విద్యార్థులకు తెలియ చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజగోపాల్, కామినేని వైద్య కళాశాల యాజమాన్యానికి పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు ఉచితంగా సేవ చేసిన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. రాజగోపాల్, ఉపాధ్యాయులు వి. రమేష్, ఎం. వెంకటేష్, వైద్య బృందం డా, బి. సోనాలి, డా, బి. అంజలి, డా,, బి. నమ్రత, డా, సిహెచ్. మేఘన, పిఆర్‌ఓ బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.



గుట్టలో గుర్రం యాదగిరిరెడ్డి నాల్గో వర్థంతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

సీపీఐ నాయకులు, రామన్నపేట మాజీ శాసనసభ్యులు గుర్రం యాదగిరిరెడ్డి 4వ వర్థంతిని యాదగిరిగుట్టలోని ఆపార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ మాట్లాడుతూ గుర్రం యాదగిరిరెడ్డి భూమి కోసం, భుక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం రావడంలో కట్కూరి రామచంద్రారెడ్డి,ధర్మభిక్షం కలిసి పనిచేసిన నాయకులన్నారు. మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ సొంతిండ్ల కూడా లేకుండా పేద ప్రజల కోసమే పనిచేసిన గొప్ప నాయకులన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు,మండల సహాయకార్యదర్శి పేరబోయిన మహేందర్,పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మురారిశెట్టి శంకర్,నరసింహ,రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలంతా కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ముస్లిం మైనార్టీలంతా అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉజ్మ షాకీర్ ,ప్రధాన కార్యదర్శి టీపీసీసీ మైనార్టీ విభాగం మహమ్మద్ రఫీయుద్దీన్ గౌరీ లు బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి మద్దతుగా భువనగిరిలో ప్రచారం నిర్వహించారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముస్లిం మైనార్టీ వార్డులు పాడి నగర్ 76,77 బూత్‌లలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో పాటు ముస్లిం మైనార్టీ డిక్లరేషన్ మైనార్టీ ఓటర్లకు వివరిస్తూ ఓటు వేసి కాంగ్రెస్ అండగా ఉండాలని ముస్లిం మహిళలు, యువకులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నిర్ణయించిన పరిశీలకులు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు హహమ్మద్‌బాబా, సయ్యద్ రషీద్‌హుస్సేన్, మహ్మద్ ఫయాజ్, సేవాదళ్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ వాజిద్, లాయిక్‌అహ్మద్, మైనార్టీ మహిళా నాయకురాలు ఇస్రత్, సయ్యద్ అహ్మద్ అయ్యోఖాన్,సాజిద్ పాల్గొన్నారు.

బొల్లం మల్లయ్యను మెజార్టీతో గెలిపించాలి

- అత్తకు రూ.5 వేలు, కోడళ్లకు రూ.3 వేలు
- పచ్చి రాజకీయ అవకాశవాది రాజగోపాల్‌రెడ్డిని ఓడించాలి
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆగమాగం
- చౌటుప్పల్, కోదాడరోడ్‌షో బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

నవతెలంగాణ-కోదాడరూరల్, చౌటుప్పల్

బీఆర్‌ఎస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో బొల్లం మల్లయ్య యాదవ్ ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన రోడ్‌షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. మల్లయ్యను ఓడించాలని పెద్దలు కుట్రలు చేస్తున్నారన్నారు.చుట్టపు చూపుగా వచ్చే వాళ్ళను ఆలోచిద్దామా.. ఇక్కడనే ఉండే బిడ్డను గురించి ఆలోచిద్దామా అంటూ కాంగ్రెస్ నాయకులను ఘాటుగా విమర్శించారు. కేసీఆర్ వల్లే కాళేశ్వరం నుండి ఇక్కడికి నీళు వస్తున్నాయని నిజం కాదా అని ప్రశ్నించారు.డిసెంబర్ 3 తర్వాత తెలంగాణ ప్రభుత్వం 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం ఏర్పాటుచేస్తుందన్నారు. కోడళ్ళకు 3000, ఆసరా పింఛన్ అందుకుంటున్న అత్తలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వబోతున్నట్టు తెలిపారు. కోదాడలో బీజేపీ క్యాండెట్ లేడా జనసేనకు ఇచ్చారా అయ్యయ్యో అని విమర్శించారు.మోడీ ఆరోజు సిలిండర్‌కు మొక్కి నాటు ఓటు వేయాలని చెప్పిండని, ఓటు వేసిన తర్వాత మనం నెత్తిమీద కూర్చుండు రూ.600 సిలిండర్ రూ.1200 అయ్యిందని ఆరోపించారు.మన ప్రభుత్వంలో రూ.400కే సిలిండర్ ఇస్తామన్నారు.రైతుబంధు ఎకరాకు రూ.10 వేల నుండి రూ.16వేలకు పెంచుతామన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇవ్వడంతో పాటు రూ.5 లక్షల జీవిత బీమా చేస్తామన్నారు. ఇక్కడ పాలిటెక్నిక్ కాలేజీ కూడా వస్తుందన్నారు. బొల్లం మల్లయ్య గెలిచిన తర్వాత కన్మంతరెడ్డి అన్నకు రాష్ట్రస్థాయిలో సముచిత న్యాయం ఉంటుందన్నారు.ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఆకలి చావులు అలాంటి దరిద్రపు రాజ్యం మనకు కావాల్నా అని ప్రశ్నించారు.. ఏ పార్టీకి వ్యతిరేకంగా అయితే నందమూరి తారకరామారావు పార్టీ పెట్టారో ఇప్పుడు టీడీపీ వాళ్లు ఆ పార్టీకి ఓటేస్తారా అన్నారు. ముందుగా ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ తారక రామారావు ఆధ్వర్యంలో కోదాడ పట్టణాన్ని ఎంతో సర్వాంగ సుందరంగా అభివద్ధి చేశామన్నారు.ఎరొకసారి అవకాశం వస్తే పట్టణాన్ని ఇంకా అభివద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.అంతకుముందు బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆహ్వానం పలికారు. ఖమ్మం క్రాస్‌రోడ్ నుండి రంగా థియేటర్ సెంటర్ వరకు బాణాసంచా పేల్చుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పచ్చి రాజకీయ అవకాశవాది రాజగోపాల్‌రెడ్డిని ఓడించాలి

చౌటుప్పల్ : డబ్బు ప్రలోభాలతో ప్రజలను మోసం చేసేందుకు వచ్చిన పచ్చి రాజకీయ అవకాశవాది మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఓడించాలని రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని రోడ్డు షో నిర్వహించారు. ఈ రోడ్డు షోలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు.


చౌటుప్పల్‌లో..

55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మునుగోడు ప్రజలకు ఫ్లోరిన్ నీరు తాగించారన్నారు. మునుగోడు ప్రజలు ఫ్లోరిన్ నీరు తాగి కాళ్లు, చేతులు వంకర్లు పోయి అనేక అనారోగ్యాలకు గురయ్యారన్నారు. మునుగోడులో ఫ్లోరోసిస్‌ను పెంచి పోషించింది కాంగ్రెసేనన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు అనేక నీటి కష్టాలు ఉండేవన్నారు. చౌటుప్పల్ పట్టణంలో మిషన్ భగీరథ పైలాన్ ఏర్పాటుచేసి మంచినీరు అందించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుబంధు వేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు 24 గంటల కరెంట్‌పై ఎక్కడ ఉందని వాగుతున్నారని, వారిద్దరికి ఒక బస్సు కట్టి మునుగోడులో తిప్పుతానని, ఏ గ్రామంలోనైన కరెంట్ స్థంభాల వైర్లను పట్టుకోవాలని చెబుతానన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ వారు ఒక ఛాన్స్ ఇవ్వాలని అడుగుతున్నారని, 55 ఏళ్లలో 11 సార్లు అవకాశమిస్తే ఏం వెలగబెట్టారన్నారు. ఇప్పుడు మళ్లీ ఛాన్స్ ఇస్తే ఎరువుల కోసం దుకాణాల ముందు క్యూలో నిలబడాలా, కరెంట్ కోసం అర్ధరాత్రి మళ్లీ పొలాల వద్దకు వెళ్లి పాములు, తేళ్లు కరిచి చనిపోవాలా అన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అంటాడు, భట్టివిక్రమార్క ధరణి వద్దని అంటాడని తెలిపారు. డిసెంబర్ 3న ఫలితాలు రాగానే సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాగానే కొత్త రేషన్‌కార్డులు, ఆసరా పింఛన్లు అర్హులకు అందిస్తామన్నారు. కేవలం డబ్బుల కోసం రాజకీయాలు చేసి డబ్బులతోనే జనాలను కొనొచ్చని భావిస్తున్న కోమటిరెడ్డి బ్రదర్స్ ను ఓడించి తగిన బుద్ధిచెప్పాలన్నారు. 30న జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ రోడ్డు షోలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కల్లుగీత కార్పొరేషన్ ఛైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, జిల్లా పరిషత్తు ఛైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్‌భాస్కర్, పాల్వాయి స్రవంతి, జెల్ల మార్కండేయులు, చింతల దామోదర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

పల్లెగూడెం సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బీబీనగర్ మండలం పల్లెగూడెం గ్రామ సర్పంచ్ సప్పిడి సంజీవ రెడ్డి, వార్డు మెంబర్లు మెట్టు మల్లేష్, పల్లె భూపాల్‌రెడ్డి బుధవారం కాంగ్రెస్ మ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటుగా సప్పిడి నర్సిరెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సప్పిడి కళ్యాణ్‌రెడ్డి, పల్లె బాల్ రెడ్డి, అప్పిరెడ్డి దామోదర్ రెడ్డి, సూరకంటి నర్సిరెడ్డి, బస్వారెడ్డి, పల్లె కొండల్ రెడ్డి, మెట్టు కుమార్‌లు కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బలరామ్‌రెడ్డి పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

- కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలను వీడి గులాబీలో చేరిక,
- గులాబీగూటికి చేరిన కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, గండూరి రాధిక రమేశ్‌రెడ్డి
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేటలో ముఖ్యమంత్రి కేసీఆర్ సభ విజయవంతం కావడంతో పలు పార్టీలకు చెందిన నాయకులు, కౌన్సిలర్లు బీఆర్‌ఎస్ బాట పట్టారు. బుధవారం పట్టణంలో పలు ప్రాంతాల్లో జరిగిన ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్, బీజేపీ,బీఎస్పీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో ఆయా పార్టీల నుండి వలసలు వెల్లువలా కొనసాగుతున్నాయి. ఇదే కాకుండా క్షణికావేశంలో పార్టీని వీడిన వారందరూ తిరిగి సొంతగూటికి చేరుతుండగా, భవిష్యత్‌పై నమ్మకంతో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సీనియర్ నాయకులు,కార్యకర్తలు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారు.నేడు ఒక్కరోజే 38 వ వార్డ్ కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్, 15వ వార్డ్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ లు తిరిగి పార్టీలో చేరగా, కాంగ్రెస్ మాజీ శాసనసభ్యులు అనుమలపురి పరంధాములు కుమారుడు అనుముల పురి రవిబాబు కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి భిఆర్ఎస్ లో చేరారు. ఆయనతోపాటు ఎన్ఎస్ యూఐ ,యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మరో సీనియర్ నాయకులు పోలగాని కృష్ణ కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరారు. మరోవైపు పట్టణానికి చెందిన రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి గార్లపాటి మమతారెడ్డి , బిజెపి పట్టణ అధ్యక్షుని సోదరుడు కోటగిరి జగదీష్ బీజేపీకి గుడ్ బై చెప్పి బీఆర్ఎస్‌లో చేరారు. ఆత్మకూర్ మండలం కందగట్ల, సూర్యాపేట రూరల్ టేకుమట్ల కు చెందిన కాంగ్రెస్ ,బీజేపీ నేతలు, కార్యకర్తలు కూడా ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్ లో చేరగా వీరందరికీ గులాబీ కండువాలతో మంత్రి జగదీశ్‌రెడ్డి ఆహ్వానం పలికారు.

దామోదర్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

అనుములపురి రవిబాబు

కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు అనుములపురి రవిబాబు అన్నారు.సూర్యాపేటను నందనవనం చేసింది జగదీశ్‌రెడ్డి మాత్రమేనన్నారు.బీఆర్ఎస్‌లో చేరికతో జన్మదన్యమైందన్నారు.

మతోన్మాద, అవకాశవాద అభ్యర్థులను ఓడించాలి

- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ, అవకాశవాద కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి అను నిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కోరారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం రాగీరు కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందన్నారు.పిలాయిపల్లి కాల్వ కోసం పోరాడి సాగునీరును సాధించిన ఘనత సీపీఐ(ఎం)దేనన్నారు. డబ్బు రాజకీయంతో వస్తున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, అనునిత్యం పేదలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ మాట్లాడుతూ ఈ నెల 26న భువనగిరి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ భారీ రోడ్డు షో నిర్వహిస్తున్నామని, ఈ రోడ్డు షోకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరీ హాజరవుతారని తెలిపారు. ఈ రోడ్డు షోను ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు రఘుపాల్, గంగదేవి సైదులు, బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, తడక మోహన్, శ్రీను, అశోక్, అలివేలు, శ్రీకాంత్, మదార్, నందీశ్వర్, వెంకటేశం, యాదయ్య, సబిత పాల్గొన్నారు.



డబ్బు సంచులతో వచ్చే వాళ్లకు ఓటేయొద్దు

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి



డబ్బు సంచులతో వచ్చే వాళ్లకు, దందాలు చేసే వాళ్లకు, అసెంబ్లీలో మాట్లాడలేని వారికి ఓటు వేయొద్దని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండజిల్లా వేములపల్లి మండలంలోని అన్నపరెడ్డిగూడెం, వేములపల్లి, బుగ్గ బావి గూడెం, సల్కునూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనని గెలిపిస్తే ముందు బెంచీలో కూర్చుని ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. వేల కోట్లు పెట్టి నిర్మించిన ప్రాజెక్టులు అవినీతి పాలకుల వల్ల కూలిపోతున్నాయని అన్నారు. స్థానికంగా ఉండే వాళ్ళని గెలిపించినట్లయితే నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. గతంలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. ప్రత్యేక విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫారాలు, సబ్‌స్టేషన్లు, మంచినీరు, రహదారుల అభివృద్ధికి కృషి చేశానన్నారు మరొకసారి సుత్తి కొడవలినక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఓటు వేసి గెలిపించినట్లయితే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతానని ప్రజల తరపున ఎమ్మెల్యేగా పోరాడుతానని అన్నారు .ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి ఫాదూరి గోవర్ధన, మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి,రొండి శ్రీనివాస్ ,ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య, పాల్వాయి రామ్ రెడ్డి ,పోలబోయిన వరలక్ష్మి ,రెమిడీల పరశురాములు, ప్రణీత్ రెడ్డి, రెమిడాల, బిక్షం,రాధిక, సైదులు, పతాని శ్రీను, సంపత్, బీఎస్పీ నాయకులు రమేష్, దినేష్ ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-తుంగతుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలకు ఆకర్షితులై ఎంతోమంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరికిశోర్‌కుమార్ అన్నారు.బుధవారం ఆపార్టీ మండల ప్రధాన కార్యదర్శి పంజాల ప్రభాకర్ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.సబ్బండ వర్గాలకు సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు.ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గుండగాని శ్రీనివాస్, కంచర్ల కుశలవరెడ్డి, దుర్గయ్య, శ్రీహరి, కట్ల చంద్రయ్య, యాదగిరి, ప్రవీణ్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నాసాపై అవగాహన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, ప్రపంచ విజ్ఞానాన్ని అందించేందుకు గాను బుధవారం నార్కట్‌పల్లి శ్రీ చైతన్య పాఠశాలలో "నాసా" కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అనేక విజ్ఞాన విషయాలు వివరించి, విద్యతోపాటు, విజ్ఞానవంతమైన కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులందరికీ నాసా కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సుధాకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ సుజన్ రాథోడ్, ప్రిన్సిపల్ నవనీత, నాసా ప్రోగ్రామ్ ఇంచార్జ్ పరశురాం, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

జూలకంటిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-దామరచర్ల

మిర్యాలగూడ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం), బీఎస్పీల ఆధ్వర్యంలో దామచర్ల, వీర్లపాలెంలలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ సుత్తే కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి రంగారెడ్డిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో డివిజన్ రైతు సంఘం నాయకులు బి కోటిరెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్, రవి ,సత్యనారాయణ బీఎస్పీ నాయకులు నాగేందర్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీలోని మూడో వార్డులో బుధవారం బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడల ఆదిమల్లయ్య యాదవ్, శేపూరి రవీందర్,కూరెళ్ళ లింగస్వామి, పొన్నం లక్ష్మయ్య, బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి, గుండెబోయిన సైదులు, మెండే సైదులు, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, జిట్ట బొందయ్య, సామ వెంకట్ రెడ్డి, జడల రాజీవ్ యాదవ్, వల్లమల్ల యాదగిరి, పాల బిక్షం, పబ్బం సత్యనారాయణ, మందడి జనార్దన్ రెడ్డి, పోలేపల్లి సత్యనారాయణ, కమ్మం పాటి నరసింహ, కోమటిరెడ్డి అశోక్ రెడ్డి, ఆగు అశోక్, ఆవుల ఆనంద్, చిత్రగంటి ప్రవీణ్, ఎండి యాసిన్, జోగు శ్రీకాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాలునాయక్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-చింతపల్లి



దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ చింతపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు చిక్కొండ సాయిరాం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కురుమేడు గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పు శ్రీశైలం, ఎస్.కె గౌస్ పాషా. ఎండి ఖలీల్ నాగిళ్ల రమేష్ దండేట్కర్ నరేష్, ఎండి ఇబ్రహీం అనంతుల రామకృష్ణ ఎండి ఖాదర్ అనంతుల పవన్ గండేటి రమేష్, పి రాజు తదితరులున్నారు.

ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్

- జయవీర్ గెలువు కోసం తల్లి సుమతి, సతీమణి అనుశ్రీ ప్రచారం

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో జోరుపెంచింది. బుధవారం పెద్దవూర మండల కేంద్రంలో మాజీ మంత్రి జానారెడ్డి సతీమణి కుందూరు సుమతి, ఆమె కోడలు



జయవీరు సతీమణి అనుశ్రీ ప్రతి షాపుకు వెళ్లి కాంగ్రెస్ అరు గ్యారంటీలపై ప్రచారం నిర్వహించారు. గత 40 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ జనారెడ్డి ఫ్యామిలీలో మహిలు ఎప్పడు ప్రచారంలో పాల్గొనలేదు. ఈసారి జయవీర్ గెలువు ముందే ఖాయం అయింది. కనుక అధిక మెజార్టీ సాధించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కిగిఫ్ట్‌గా ఇవ్వాలని ప్రచార హెూరు పెంచారు. ఈ సందర్భంగా కుందూరు సుమతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు చామల సువర్ణ, పిఏ సి ఎస్ ఉపాధ్యక్షులు పబ్బు అంజమ్మ యాదగిరి, అనుముల వెస్ ఎంపీపి అరుణ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గిన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ తోటి సాధ్యమని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన చింతపల్లి మండలంలోని గడప గడప ప్రచారంలో భాగంగా బాలనాగని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. తక్కల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేతరి శోభ రాణి, యేసు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో బాలునాయక్ సమక్షంలో చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి ముచ్చర్ల యాదగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సింహారెడ్డి రవీందర్ గౌడ్ పోతవని రామస్వామి గౌడ్ కర్రె మల్లప్ప. నరసింహ. మేతరీ శ్రీనివాస్. అశోక్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన లారీ, బైక్ మెకానిక్ వర్కర్స్

చిట్యాలటౌన్ :చిట్యాల పట్టణంలోని 4వ వార్డుకు చెందిన లారీ, బైక్ మెకానిక్ వర్కర్స్ బుధవారం మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎస్కే నూర్ పాష, ఎస్కే షకీల్, రవితేజ రెడ్డి, ఎండీ. నజీరోద్దిన్, పాషా, అక్బర్, అన్వర్, ఆస్లామ్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ, నాయకులు గంట శ్రీనివాస్ రెడ్డి, జిట్ట బిక్షం, రాదారపు వెంకన్న, మైనార్టీ నాయకులు ఎస్కే ఇబ్రహీం, ముబిన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి



మాడుగులపల్లి మండల పరిధిలో గల కుక్కడం గంద్రవాణి గూడెం తోపుచర్ల సీత్యా తండా, పుచ్చకాయల గూడెం, బొమ్మ కళ్ళు గ్రామాలలో బుధవారం రోజు విస్తృత ప్రచారం నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి.కార్యకమంలో వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి అభివృద్ధి ఏమి సాధించలేక పోయిందని, ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చడంలో ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తానని చెప్పిన కేసీఆర్ ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగుతూ దళితులను మోసం చేశాడని అన్నారు. మన నియోజకవర్గంలో గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉంటున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఏమి అభివృద్ధి చేశాడని, గత పాలకులు కాంగ్రెస్ వారు కూడా అభివృద్ధి చేసింది ఏమీ లేదని వాళ్ల దందాలకు మాత్రమే పనికొస్తారని, బీఆర్ ఎస్ అయినా కాంగ్రెస్ అయినా రెండు పార్టీల నాయకులు వేరైనప్పటికీ వారి బుద్ధులు ఒకటేనని దొందు దొందే అని వ్యాఖ్యానించారు. కల్లబొల్లి కబుర్లు చెప్పి మభ్యపెట్టే వారికి ఓటు వేసే స్థితిలో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు లేరని,తోపుచర్ల పిర్కా అనేది జిల్లాలోనే పేరుగాంచిన పౌరుషాల గడ్డ అని అన్నారు.కనుక చిత్త కొడవలి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించగలరని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ప్రచారంలో వారి వెంట సీపీఎం పార్టీ వేములపల్లి మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి,మాడుగులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు రెమడాల పరుశురాములు,పోలెబోయిన వరలక్ష్మి,మండల నాయకులు రెమడాల భిక్షం,తంగెళ్ళ నాగమణి,పతాని శ్రీను,బొంగరాల వెంకటయ్య,బొమ్మకంటి వెంకటయ్య,కేసాని లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో మండలంలోని ఒగోడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దోరపల్లి యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో 50 మంది, చందుపట్ల గ్రామానికి చెందిన 50 మంది బుధవారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మండల రవీందర్, పెళ్లి నరసయ్య దోరేపల్లి నర్సయ్య, మాధ రాములు, దేశగోని వెంకన్న, అక్కినపల్లి వెంకటయ్య, కట్ల సిద్దు, చిట్టిపాక సైదులు, గోనె సురేందర్, నరేందర్, వద్ది సత్యనారాయణ, టంగుటూరి సాయిలు, వనం యాదయ్య, వద్ది వెంకటేశ్వర్లు, పోల్లగొని నవీన్, గంగుల మల్లయ్య తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ తో పాటు నాయకులు ఉన్నారు.

జగదీశ్‌రెడ్డిపై ఎన్నారై రవీందర్‌రెడ్డి ఫైర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఐదులక్షలరెడ్డి.. గుంట్లకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అని ఎన్నారై గడ్డంపల్లి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలని ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో మంత్రి జగదీష్ రెడ్డి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించుకుంటూ రాజకీయం నడిపించారని, నాగార్జునసాగర్ బీఆరెస్ ఇంచార్జ్‌గా ఉన్న నోముల నర్సింహయ్యను కూడా అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి అవసరం ఉన్నచోట్ల కులాలను వాడుకుంటారని అవసరం తీరిన వెంటనే కులాల మధ్య చిచ్చు పెడతారని ఆయన నిప్పులు చెరిగారు. తొలి తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ తెలంగాణ తల్లి అని అలాంటి తల్లిని నిరాధారణకు గురిచేసిన వ్యక్తి మంత్రి జగదీష్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి సైదిరెడ్డి, తన్నీరు సతీష్‌రెడ్డి నర్సింహ, పోతునూరు సర్పంచ్ దుర్గమ్మ శ్రీనివాస్ మరియు ఉద్యమకారులు అతని ఆలోచనలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-మునుగోడు



నల్గొండ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు తమ పదవికి రాజీనామా చేసి బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి సమక్షంలో తమ నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా మండల సైదులు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి ప్రచారం చేసి గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు . మునుగోడు నియోజకవర్గం లో అభివృద్ధి జరగాలంటే కూసుకుంట్ల తనే సాధ్యమని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి వెంకటరెడ్డి , గోపి , ఎల్లంకి శ్రీశైలం తదితరులు ఉన్నారు.

అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ద్వారానే అన్నివర్గాల అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని మిర్యాలగూడ అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జి, కర్ణాటక రాష్ట్రం కోలార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి పర్యవేక్షకులు రాజ్యసభ సభ్యులు జీసీ చంద్రశేఖర్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార బీఆర్ఎస్ కుటుంబపాలనను ప్రజలు అంతమొందించాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యంతో పాటు టీవీ, ఫోన్, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటర్నెట్ తెచ్చింది కాంగ్రెస్ అన్నారు. బీజేపీ పదేండ్ల పాలనలో హెచ్ఎంటీ, ఎన్జీఎఫ్, హెచ్ఏఎల్ సహా పలు జాతీయ కంపెనీలను మూసివేసిందని ఆరోపించారు. అణగారిన వర్గాల అభివృద్ధికి దేశానికి కాంగ్రెస్ పాలన ఎంతో అవసరం అన్నారు. కర్ణాటక లో ఉచిత విద్యుత్, 10కేజీల బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి అందిస్తూ పేదల అవసరాలు తీరుస్తున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక నుంచి డబ్బులు వస్తున్నట్లు బీఆర్ఎస్ చేసిన దుష్ప్రచారం ఖండిస్తూ ప్రజా సేవకుడు బత్తుల లక్ష్మా రెడ్డి ని గెలిపించాలని కోరారు. సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు షేక్ నవాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపగాని మాదవి, పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఎంఏ ఆరిఫ్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాయిబ్రాహ్మణుల మద్దతు కాంగ్రెస్‌కే

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణ నాయిబ్రహ్మన సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో తమ మద్దతును కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టి నిర్ణయం తీసుకున్నట్లు బ్రాహ్మణుల సంఘం ప్రకటించింది. ఈనెల 30 వ తేదీన జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి గ్రామములో ఉన్న నాయి బ్రాహ్మణుల కుటుంబాలు సమిష్టిగా పనిచేస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. అంతరం పట్టణములో 10వ వార్డులో బాలునాయక్ గెలుపును కోరుతూ ఆయన సతీమణి నేనావత్ జ్యోతి ప్రసన్న, కుమారుడు అభిలాష్ నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, శిరందాసు కృష్ణయ్య, పున్న వేంకటేశ్వర్లు, యాదగిరి రావు, జ్యోతిబసు, కామోజు విజయ్, భాస్కర్, ఉమ్మయ్య వెలిజాల సురేష్, మోహన్ బాబు, కృష్ణయ్య పాల్గొన్నారు.

రేపు రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన సభ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో ఈ నెల 24 జరిగే రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన బహిరంగ సభ విజయవంతం చేయాలని మండల కో ఆప్షన్ సభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాదగిరిగుట్ట మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ యాకుబ్ కోరారు.బుధవారం ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీకి చెందిన అభిమానులు నాయకులు, కర్షక, కార్మిక విద్యార్థి, ఉద్యోగ ఇతరత్రా సంఘాల అన్ని రంగాలతో ప్రజల తో పాటు మైనారిటీకి సంబంధించిన ప్రజలు అత్యధికంగా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు.రోడ్ల రవాణాలతో పాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలు కోరుతున్న రఘునాథపురం, మాదాపురం కొత్త మండలాలు ఆలేరు రెవెన్యూ డివిజన్ ప్రకటించడానికి హామీ ఇవ్వనున్నారన్నారు.నియోజకవర్గకేంద్రంలో వంద పడకల ఆస్పత్రి, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టతో పాటు జైనపుణ్యక్షేత్రం కొలనుపాక కు అభివృద్ధికి అవసరమైన చర్యలు హామీ ఇవ్వనున్నట్టు తెలిపారు.



ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

శాసనమండలి మాజీ సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా వారి నివాసానికి భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ జడల అమరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు అధికం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-రాజపేట

మాజీ ఎమ్మెల్యేసీపీఐ సీనియర్ నాయకులు గుర్రం యాదగిరిరెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి చిగుళ్ల లింగం, జిల్లానాయకులు కొల్లూరి రాజయ్య, ఆదినారాయణ,గుజ్జ కృష్ణ, అశోక్ పాల్గొన్నారు.

గొంగిడి సునీతను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి, బొందుగుల, సోమవారం, గ్రామాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలిపించాలంటూ ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వారిపెల్లి గ్రామంలో ఇంటింటా బొట్టుపెట్టి ప్రచారం నిర్వహించారు.ఆలేరు మరింత అభివృద్ధి చెందాలంటే గొంగిడి సునీతను మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎడ్ల స్వరూపారామచంద్రా రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరిరవి, జూకంటి జానకిరాములు,ఎడ్ల శ్రవణ్‌కుమార్‌రెడ్డి,భూపతి కిషన్, శరత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో శాసనసభ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడంతో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అర్వి కర్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు ఈనెల 30వ తేదీన జరగనున్న పోలింగ్ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు,పోలింగ్ స్టేషన్ లాల్లో ఏర్పాటు,సెక్టార్, రూట్ లు,ఎపిక్ కార్డుల పంపిణీ,హెూం ఓటింగ్,ఎన్నికల పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్,జిల్లాలో చేపట్టిన చర్యలు వివరించారు. ఈ సమీక్షలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రిని సరిచూసుకోవాలి

- పోలింగ్ ముందు రోజు పోలింగ్ కేంద్రంలోనే బసచేయాలి
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు ఈవీఎంలు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని అధికారులు చెక్ చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో సెక్టార్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల కేంద్రాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది కి సెక్టార్ అధికారులు హాజరు తీసుకోవాలన్నారు. కంట్రోల్ యూనిట్, పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ కేటాయించిన పోలింగ్ స్టేషన్ కి సంబంధించినదా కాదా అని నిర్ధారించుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారి వేసిన సీల్ లను పరిశీలించుకోవాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లలో తంబు వీల్ నెంబర్, బ్యాలెట్ పేపరు ను సరి చేసుకోవాలన్నారు. కేవలం కంట్రోల్ యూనిట్ ను స్విచ్ ఆన్ చేసి యూనిక్ ఐడి నెంబర్, అభ్యర్థుల సంఖ్య, కంట్రోల్ యూనిట్ బ్యాటరీ పర్సంటేజీ చెక్ చేసి, స్విచ్ ఆఫ్ చేసి మరల క్యారింగ్ కేసులో పెట్టాలన్నారు. పేపర్ సీల్స్, స్పెషల్ ట్యాగ్స్, పింక్ పేపర్ సీల్స్, అడ్రస్ ట్యాగ్స్ ను అధికారి అడిగి తెలుసుకోవాలన్నారు. ఇండేలిబుల్ ఇంక్ బాటిల్, రబ్బర్ స్టాంప్స్, స్టాట్యూటరీ ఫామ్స్, మెటల్ సీల్, లక్క, క్యాండిల్స్, మొదలగు అన్ని వస్తువులను చెక్ చేసుకోవాలని ఆయన సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి కేటాయించిన రూట్ల వారిగా ఎలక్షన్ మెటీరియల్ తీసుకొని వెళ్లాలన్నారు. ఎన్నికల సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన వాహనంలోనే పోలీసు బందోబస్తుతో పోలింగ్ స్టేషన్ కు చేరుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సొంత వాహనాలను ఉపయోగించరాదన్నారు. సెక్టార్ ఆఫీసర్ వద్ద విధిగా ప్రిసైడింగ్ ఆఫీసర్ల సెల్ నెంబర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు పోలింగ్ కేంద్రంలోని రాత్రి బస చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులను ఎవ్వరికీ ఎలాంటి అనుమతులు గానీ, పరిమిషన్లు గానీ ఇవ్వడం చేయరాదన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినచో పూర్తి బాధ్యత సెక్టార్ ఆఫీసర్ లదే అని ఆయన హెచ్చరించారు.



వెబ్ కాస్టింగ్ శిక్షణ కార్యక్రమం..

అంతకు ముందు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో ఏర్పాటుచేసే కంట్రోల్ రూమ్ ద్వారా వెబ్ కాస్టింగ్ ను మానిటరింగ్ చేయడానికి టీములకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెబ్ కాస్టింగ్ను మానిటరింగ్ చేయడానికి 141 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. వెబ్ కాస్టింగ్ లో భాగంగా షాడో, సమస్యాత్మక ప్రాంతాలలో పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు ఈ మానిటరింగ్ టీం పర్యవేక్షిస్తుందన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ కంపార్ట్మెంట్ పోలింగ్ సిబ్బంది ఏజెంట్ల సీటింగ్ ఏ విధంగా ఏర్పాటు చేసుకున్నారో గమనించాలన్నారు. అనంతరము ఓటింగ్లో పాల్గొనడానికి వచ్చే ఓటర్లు క్యూలో వస్తున్నారా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా వీక్షించాలన్నారు. పోలింగ్ స్టేషన్ బయట విధిగా పోలీస్ బందోబస్తు ఉన్నదా అని నిర్ధారించుకోవాలని అన్నారు. మాక్ పోల్ నిర్వహించారా, మాకు పోల్ నిర్వహించినట్లయితే అందుకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీల వివరాలను తెలుసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఎవరు సెల్ఫోన్లు వాడకుండా నిషేధాజ్ఞలు పాటిస్తున్నారా లేదా గమనించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ సరళి ప్రకారము ప్రతి రెండు గంటలకు ఒకసారి సెక్టార్ ఆఫీసర్లు పోలింగ్ ఆఫీసర్లను సంప్రదించి పోల్ పర్సంటేజీని సేకరించాలన్నారు. వివరాలను వెంటవెంటనే ఆర్వోకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఐదు గంటల తర్వాత జరిగే పోలింగ్ ను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని వెబ్ కాస్టింగ్ పర్యవేక్షకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు హేమంత్ కేశవ్ పాటిల్, చెన్నయ్య, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, ఎస్ఐసి అధికారి గణపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో కాంగ్రెస్‌ను అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ- తిరుమలగిరి

ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్‌ను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం కోరారు. బుధవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణల దృష్ట్యా తమ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతునిచ్చి అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని ఆయన చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం లో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని నిస్వార్థంగా సేవ చేసిన మందుల సామెల్ గెలిపించి అభివృద్ధికి స్వాగతం పలకాలని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దందా ,భూమాఫియాతో పాటు పలు రకాల వ్యాపారాలకు ఆజ్యం పోస్తున్న అధికార పార్టీ నాయకుల ఆగడాలను అరికట్టేందుకు ప్రజలందరూ ఎన్నికల్లో ఓటు ద్వారా చైతన్యమై తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా అవినీతి పాలన అంతమొందించడానికి తాము కంకణం కట్టుకొని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతునిస్తున్నామని అని చెప్పారు. రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులన్ని నాణ్యత లోపం మూలంగా అవి మధ్యలోనే కుంగిపోతున్నాయని అని చెప్పారు. ప్రాజెక్టుల డిజైన్లు సక్రమ లేకపోవడం మూలంగా వేలాది కోట్ల రూపాయల దనం దుర్వినియోగమైందని ఆరోపించారు.సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దుంపల కృష్ణారెడ్డి, సుంకర జనార్ధన్ , కందుకూరి లక్ష్మయ్య, తిరుమనీ యాదగిరి, దాచేపల్లి వెంకన్న ,సంకేపల్లి కొండల్ రెడ్డి, మామిడాల సర్పంచ్ కరుణాకర్ ,భత్తుల శ్రీనివాస్ ,కిస్టు నాయక్, కే రోశయ్య,పంగ బిక్షం. వంగారి సోమయ్య, పానగంటి గణేష్ ఎం డి ఖలిం తోట ఉపేందర్. ఎస్ రఘునందన్ రెడ్డి ఎర్ర గొల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.